

16వ పేజీలో...

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి

రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 03, సెప్టెంబర్ 2025 16 పేజీలు


# సిఎం సారూ.. పెదవాగు.. బతుకింతేనా?

## పునరుద్ధరణ హంబక్కేనా

అశ్వారావుపేట, ప్రభాతవార్త : ప్రతిష్ఠాత్మక మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టయిన "పెదవాగు" గోదాట్లో కలిసి మొన్న జూలై 18 కి ఏడాది పూర్తయిన విషయం కొత్తగా చెప్పక్కర్లేదు. ఈరోజుకీ దాని పునరుద్ధరణో లేక మరమ్మతో.. ఏ దిక్కూమొక్కూ లేదు. పుష్కలమైన వర్షాలు పడుతున్నాయి. ఒడిసి పట్టాల్సిన జలరాసులు వృధాగా పోతుంటే రైతుల గుండె తరుక్కుపోతున్నది. ఎవరైనా ఏం చేయగలరు. చూస్తూ విలపించడం మినహా. ఇలాంటి పరిస్థితుల్లో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అశ్వా రావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ ని సందర్శిస్తున్న సందర్భంగా ఈ అతి ముఖ్యమైన విషయాన్ని రైతుల పక్షాన ప్రభాతవార్త ఆయన దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నంలో భాగమే ఈ తాజా వ్యాసం.

- సీతారామా కాలువల నాణ్యతపై దృష్టి పెట్టండి
- చిన్నతరహా నీటి ప్రాజెక్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి
- భూసేకరణ పరిహార ప్రక్రియ అస్తవ్యస్తం
- నపుంసక పామాయిల్ మొక్కల ఆందోళనకు ముగింపెప్పుడు
- అప్పులపాలైన గ్రామ పంచాయతీల సంగతేంది

2వ పేజీలో...









# మద్యం.. విచ్చలవిడి!

2 లో..

- బెల్టుకు సిండి"కేటు"ల అండ
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమ దందా
- బాటిల్ పై రూ. 30 నుండి 50 వరకు అదనపు బాదుడు
- బెల్టు షాపులకు మద్యం తరలించేందుకు పోటాపోటీలు
- బెల్ట్ షాపుల్లో విక్రయించేదంతా నిఖార్సైన మద్యమేనా.?
- బెల్టు మాటున కల్తీ మద్యం విక్రయాలు.?

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. మంచినీళ్లు దొరకవేమో గాని.. మద్యం మాత్రం ఎక్కడ కావాలంటే అక్కడ దొరుకుతుంది.. అది కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు.. ఎంత కావాలంటే అంత దొరుకుతుంది. కిరాణా షాపుల మాటున.. డబ్బి కోట్ల మాటున.. హైవే దాబాలలో.. లెక్కకు రాని అక్రమ మద్యం వ్యాపారం మూడు క్వార్టర్లు.. ఆరు ఫుల్లు ల్లా గా దర్జాగా సాగుతున్నా సంబంధిత శాఖల అధికారులకు మాత్రం ఇవేమీ కనబడటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాల్లో

# రామలింగేశ్వర స్వామి భూములపై.. సర్వే



2వ పేజీలో...

- "ఆలయ భూముల సరిహద్దుల గుర్తింపు
- ఎండోమెంట్-రెవెన్యూ శాఖల సంయుక్త సర్వే
- 16.1 ఎకరాల్లో మిగిలింది కేవలం 3 ఎకరాలు
- తుది నివేదిక రెండు రోజుల్లో : తహసిల్దార్

చింతకాని ప్రభాతవార్త

మండలంలోని వందనం గ్రామ శివారులో ఉన్న రామలింగేశ్వర

# నెర వేరనున్న సొంతింటి కల

- గిరిజన ప్రాంతమైన బెండలపాడు చారిత్రక ఘట్టం
- పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2వ పేజీలో...

చంద్రుగొండ, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం బెడాలపాడు

# సిఎం సారూ.. పెదవాగు బతుకింతేనా

## (మొదటి పేజీ తరువాయి..)

### సిఎం గారూ ఈ అన్నంగిన్నెకి జీవం పోయండి

జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మారుమూల బీడుపడ్డ భూముల గొంతులో గుక్కెడు నీళ్ళుపోసి దాహం తీర్చి సస్య శ్యామలం చేసేందుకు ఆ మహనీయుడు.. సాగించిన భగీరథ ్యత్నంనుంచే ఈ పెదవాగు ప్రాజెక్టు పురుడుపోసుకుంది. ఐదు దశాబ్దాల పాటు లక్షల కుటుంబాలకు అన్నంపెట్టింది. పశువులకు వేసవిలో తాగునీరందించింది. ఆమాటకొస్తే మనుషులకోసం కూడా ఇదే రిజర్వాయర్‌మీద ఫ్లోరైడ్ రహిత రక్షిత మంచినీటి పథకాన్ని కూడా పెట్టారు. ఇలాంటి అమూల్యమైన కట్టడం పోయిన ఏడాది వరదల్లో పునాదులతో సహా లేచిపోయింది. 85శాతం ఆంధ్రా లోనూ., తత్తిమా 15శాతం తెలంగాణా లోనూ దీని ఆయకట్టు ఉన్న కారణంగా., పునరుద్ధరణ కోసం కేటాయిం చాల్సిన కోట్లాది రూపాయల విషయంలోనూ సహజంగా ఇదే నిష్పత్తిలో రెండు రాష్ట్రాలూ వాటాలు వేసుకో వాల్సి వచ్చిన కారణంగా ఈ వంతుల పంచా యతీ ఎటూ తేలక భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పెద్దమనసుతో దీనిపై ఉన్నతస్థాయి సమీక్ష జరిపించి, ఏదో ఓ తీరున మోక్షం కలిగించాలని రైతాంగమంతా పార్టీలకతీతంగా ముఖ్యమంత్రికి సవినయంగా చేతులు జోడించి విన్నవించుకుం టున్నారు. చంద్రుగొండ మండలం లోని వెంగళరాయసాగర్ పరిస్థితీ ఇందుకు భిన్నంగా లేదు. నియోజకవర్గ వ్యాప్తంగా చిన్నాచితకా సాగునీటి వనరులకు దశాబ్దాల కాలంగా మరమ్మతులు లేక వాటి దుస్థితి వర్ణణాతీతం.

### సీతారామా కాలువల నాణ్యత ఆందోళనకరం

అశ్వారావుపేట..దమ్మపేట మండలాల అటవీ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ కాలువల నాణ్యత ఆందోళనకరంగా ఉన్నది. అనేక చోట్ల చేపట్టిన కాంక్రీట్ పనులు చాలా నాసిరకమని చూస్తేనే తెలుస్తుంది. డిజైన్ లోపం వల్ల కొండలు గుట్టల్లో నుంచి కిందికి కారే వర్షపు నీటితో ఎక్కడికక్కడ మట్టి నిలువనా కారి వర్రెలు ఏర్పడి పూడిక తీలుతున్నది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చివరినుంచి ఆ చివరిదాకా అనేక లోపభూయిష్ట పరిస్థితులు. ఇది ప్రభుత్వాలకు అత్యంత ప్రతిష్ఠాత్మకమని మళ్ళీ చెప్పక్కర్లేదు. ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి కోట్లాది రూపాయల విద్యుత్‌బిల్లులు కట్టి లిఫ్ట్‌ద్వారా గోదాట్లోనుంచి తోడుకు తెచ్చుకునే జలనిధులు ఈ బలహీన కాలువల ద్వారా భవిష్యత్తులో ఏవిధంగా పారతాయో ఆలోచిస్తే అగమ్యగోచరంగా ఉంటుంది. అందాకా ఎందుకు..స్టార్టింగ్ పాయింట్ అశ్వాపురం వద్దే ఈ లిఫ్ట్ నిర్మాణ పనుల్లోని భాగోతాన్ని సిఎం సార్ స్వయంగా సమీక్షిస్తే బాగుంటుందనే అభిప్రాయం సర్వత్రా ఉన్నది. ఇదిలా ఉంటే అశ్వారావుపేట..దమ్మపేట మండలాల్లో ఈ లిఫ్ట్ అవసరాలకోసం 2019 లో చేపట్టిన భూసేకరణ ప్రక్రియ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వాలకు తలవంపులు తెచ్చింది. జగ్గారం, తిరుమలకుంట, ఆసుపాక వంటి ప్రాంతాల్లో ఈరోజుకీ గడచిన ఐదేళ్ళకుపైగా అవార్డు డిక్లేర్‌చేసి పైసా దబ్బులివ్వలేదు. వీళ్ళ హక్కుల్ని మాత్రం రెవెన్యూ రికార్డుల్లోంచి తొలగించి పారేశారు. ఇంతకన్నా దారుణం ఇంకోటుం టుందా సార్... ఒక్కసారి దృష్టిసారిం చాలని గిరిజన బాధితులంతా వేడుకుంటున్నారు.

### అప్పులపాలైన గ్రామ పంచాయతీలను ఆదుకోవాలి

గడచిన బిఆర్‌ఎస్ హయాంనుంచీ సాగుతున్న ఈ సమస్యకు ఇప్పుడైనా పరిష్కారం చూపించాలని మాజీ పంచాయతీ సర్పంచ్‌లంతా ప్రాధేయపడుతున్నారు. లక్షల అప్పుతెచ్చి పనులు చేయించారు. తీరా ప్రభుత్వంనుంచి అందాల్సిన మంజూరీ లేక వాళ్ళంతా కుదేలైపోయారు. ప్రతీ గ్రామ పంచాయతీలోనూ ఈ సమస్య ఉన్నది. ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచక అప్పులపాలైనవారంతా అవస్థలు పడుతున్నారు. ఇది చాలా పెద్ద సమస్య. కాబట్టి దీన్నికూడా పరిష్కరించాలని బాధితులు అడుగుతున్నారు.

### నపుంసక పామాయిల్ సంగతేంది

ఏడాదిన్నర కాలంగా నపుంసక పామాయిల్ (హాఫ్‌టైప్) మొక్కల గందరగోళం రైతాంగాన్ని అతలాకుతలం చేస్తున్నది. విదేశాలనుంచి దిగుమతి కాబడిన సీడ్‌లింగ్ లోపాల వల్ల ఈ దుస్థితి వచ్చిందనేది కొన్ని రైతు సంఘాలు క్షేత్రస్థాయిలో పరిశోధనల ద్వారా చాలా ప్రబలంగా బయట పెడుతున్నారు. బాధిత రైతులు కూడా వీధిలో కొచ్చి తమకు జరిగిన నష్టాన్ని వెల్లడిస్తున్నారు. ఆరేళ్ళపాటు పెంచినా దిగుబడులు రావడంలేదని రోదిస్తున్నారు. అనేక చోట్ల తోటలను జెసిబిల సాయంతో తీసేసే పరిస్థితులూ వచ్చేశాయి. ఐఐఓపిఆర్ శాస్త్రవేత్తల పరిశీలన పరిశోధనా జరుగుతున్నది. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి చెబుతున్నదాని ప్రకారం., ఇలాటి బాధితులు ఇప్పటికి 200మంది రికార్డుల్లోకి వచ్చారట. గరిష్ఠంగా 1500 ఎకరాలకు పైచిలుకు ఆయిల్‌పాం తోటలు అక్కరకు రాకుండా అలంకారప్రాయంగా నిలబడి ఉన్నాయనేది ఆయన సమాచారం. ఐతే ఇందులో జరిగిందేమిటి, అసలవి హాఫ్‌టైపా కాదా.,ఇంకేదైనా లోపాలున్నాయా, ఒకవేళ నిజంగానే నపుంసక విత్తనాలు వచ్చి మనల్ని నాశనం చేసి ఉంటే., ఇవన్నీ తెచ్చింది గడచిన బిఆర్‌ఎస్ పాలనలోనే కాబట్టీ., ప్రస్తుత కాంగ్రెస్‌కి ఎలాంటి సంబంధమూ లేదుకాబట్టి, అన్నివైపులనుంచీ సంయమనంతో సమస్యని సమస్యగా చూడాల్సిన అవసరం ఉన్నది. ఇది చాలా సంక్షోభం. రాబోయే రోజుల్లో మరింత ఉధృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అప్పుడు ఎవరి చేతుల్లో ఏమీ ఉండదు. ఇప్పుడైనా ప్రభుత్వ వరంగానో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వరంగానో కలుగజేసుకుని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ నిర్మాణాత్మక శాస్త్రీయ అధ్యయనాలు మొదలెట్టడం, వీలైతే బాధితులకు చేతనైనంతలో అండగా ఉంటామని వారిలో భరోసా కల్పించడం వంటి చర్యలు చేపడితే సమంజసంగా ఉంటుందనేది అందరి ఆలోచన. సిఎం సారే ఈరోజున ఈ ప్రాంతానికి వచ్చారు కాబట్టి ఈ అత్యంత అత్యవసర సమస్యపై తక్షణం దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మద్యం విచ్చలవిడి.!

## (మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా అదే స్థాయిలో మద్యం విక్రయాల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డుకట్ట వేయాల్సిన ఆబ్కారి శాఖ అధికారులు కంచే చేను మేసిన చందంగా సిండి "కేటు" అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

జిల్లా వ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాలు, బార్లు ప్రభుత్వం నుండి లైసెన్సులు పొంది వ్యాపారులు వీటిని అధికారికంగా నిర్వహిస్తుంటే, అనధికారికంగా బెల్ట్ షాపులు, దాబాలు, రెస్టారెంట్లలో అక్రమ మద్యం వ్యాపారం యదేచ్ఛగా సాగుతోంది. ఖమ్మం నడిబొడ్డు, అక్రమ మద్యం విక్రయాలు అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయి. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన సంబంధిత శాఖల అధికారులే మోనం వహిస్తున్నారు. లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ శాఖ విధించిన టార్గెట్ల ప్రకారం మద్యం వ్యాపారులు విక్రయాలు సాగిస్తూనే ఉన్నారు. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రం మద్యం దుకాణాల్లో తమ టార్గెట్లు పూర్తి అయినా కొన్ని మారుమూల ప్రాంతాల్లోని మద్యం దుకాణాల లైసెన్సుల ద్వారా ఇండెంట్లు పెట్టుకుని నరుకు రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మద్యం దుకాణాల్లో అమ్మకాల ద్వారానే తమ నెలవారి టార్గెట్లు పూర్తి అవుతున్నా మరి బెల్టుషాపులకు పంపించే మద్యం ఎక్కడి నుండి వస్తుంది అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం రూరల్ ఏరియా ప్రాంతాల్లో సిండికేట్ లో దగ్గర నుంచే మద్యం కొనుగోలు చేయాలని, ఇతరుల వద్ద కొనుగోలు చేస్తే భౌతికదారులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### బెల్టు ల్లో దొరికే మద్యం అంతా ఒరిజినలేనా...?

ప్రభుత్వం లైసెన్స్ మద్యం దుకాణాల్లో కాకుండా అనధికార మద్యం విక్రయ కేంద్రాల్లో దొరికే మద్యంపై మందుబాబులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. మద్యం సీసాపై ప్రభుత్వ హోలోగ్రామ్ లేకుండానే నిర్వాహకులు విక్రయాలు సాగిస్తున్నారని, క్వార్టర్ బాటిల్ కు రూ.3న నుంచి రూ.50వరకు అదనంగా వసూలు చేస్తున్నా తాము తాగేది ఒరిజినల్ మద్యమో లేక కల్తీ మద్యమో తెలియక ఆందోళన చెందుతున్నట్లు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.కొన్నిసార్లు కల్తీ మద్యం ప్రభావంతో తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని వాపోతున్నారు. నగర శివారులు, పట్టణాలు,గ్రామాల్లో లెక్కకు మించిన రీతిలో బెల్టు దుకాణాలు వెలిశాయి. ఒక్కో గ్రామంలో డజను వరకు బెల్టు దుకాణాలు ఉన్నాయంటే మద్యం విక్రయాలు ఏ స్థాయిలో జరుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అయితే బెల్టు దుకాణాలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనుమతించినా అందులో దొరికేది అంతా ప్రభుత్వ బేవరేజస్ లో తయారైన మద్యమే అనుకుంటే పొరబాటే అవుతుంది.

### అర్థరాత్రి దాటినా అనధికారిక సిట్టింగ్లు:

మద్యం విక్రయాలకు ప్రభుత్వం సమయ పాలన విధించినా జిల్లాలో మాత్రం మద్యం ప్రియులకు మద్యం ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకుతుంది. ఖమ్మం, కొత్తగూడెం తోపాటు నగర శివారులు జిల్లాలోని కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లోని దాబాలు, రెస్టారెంట్లలో పగలు రాత్రి తేడా లేకుండా నిరాటంకంగా మద్యం సరఫరా చేస్తూమని కాకపోతే కొంచెం అధికంగా ఖర్చు అవుతుందనేది నిర్వాహకులు చెబుతున్న మాట. అయితే ఈ రెస్టారెంట్లు,దాబాలు నిర్వహించే వ్యక్తులు కొందరు ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల పేరు చెబుతూ సంబంధిత శాఖల అధికారులను అమ్యామ్యాలతో మ్యానేజ్ చేస్తున్నారనేది బహిరంగ రహస్యమే.

### బార్ల లోను కల్తీయే.?

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో లో నడుస్తున్న కొన్ని బార్లలో మద్యం బ్రాండ్లను కల్తీచేసి విక్రయిస్తుంటారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.ప్రీమియం,బ్లెండెడ్,స్కాచ్విస్కీల ్లో ఎక్కువగా కల్తీలు జరిపి మందుబాబుల జేబులకు చిల్లుపెడుతున్నారని కొందరు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఎక్కువ వినియోగంలో ఉండే బ్రాండ్లలోని ఫుల్ బాటిల్లలో చాకచక్యంగా బాటిల్ సీలు తొలగించి అందులోని రెండు, మూడు పెగ్గుల మందు మద్యాన్ని తీసివేసి అందులో మంచినీరు లేదా ఇతర చీప్ లిక్కర్ బ్రాండ్ కలిపి మందుబాబులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ ఇలాంటి ఘటనలు జిల్లాకేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో చోటు చేసుకున్నా సంబంధిత బార్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం కనిపించలేదు. వీటిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి పరిశీలన చేయాల్సిన సంబంధిత శాఖల అధికారులు మాత్రం చర్యలు తీసుకోలేకపోవడం వెనుక మతలబు ఏంటో మరి వారికే తెలియాలి. అక్రమ మద్యాన్ని ప్రోత్సహిస్తూ.. బెల్టులలో దందాలు నడుపుతున్న సిండి"కేటు" ల పై ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# రామలింగేశ్వర భూములపై సర్వే

## (మొదటి పేజీ తరువాయి..)

దేవస్థాన భూముల పై మంగళవారం రెవిన్యూ ఎండోమెంట్ శాఖల అధికారులు సర్వే నిర్వహించారు. ఆలయ భూముల కబ్జా కు గురయ్యాయని గత నాలుగు రోజులుగా వార్త జాతీయ దినపత్రికలో " ధర్మానికి దహన సంస్కారం" అదే విధంగా శివోహం.. శివ హోం ...రామలింగనీ ఆస్తులకు అశ్రుతర్పణం .. అనే కథనాలు వార్త జాతీయ దినపత్రికలో ప్రచురించిన సంగతి తెలిసిందే. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ రెవిన్యూ ఎండోమెంట్ శాఖ నిర్వహించి తుది నివేదిక అందజేయాలని ఆదేశించిన సంగతి కూడా విధితమే. ఈ మేరకు ఎండోమెంట్ ,రెవెన్యూ శాఖ అధికారులు ఎట్టకేలకు మంగళవారం భూముల గుర్తింపుకు గాను అందుబాటులో ఉన్న రెవిన్యూ రికార్డుల మేరకు సర్వే చేపట్టారు. ఎండోమెంట్ జోనల్ వరంగల్ సర్వేయర్ అనిల్,మండల రెవెన్యూ సర్వేయర్ నవీన్ ఆధ్వర్యంలో రామలింగేశ్వర భూములకు సంబంధించిన సర్వేనెంబర్ 60లో ఎక్కడెక్కడ భూమి ఉంది...ఎంతవరకు ఉందనేది దానిపై హద్దులను గుర్తించడం జరిగిందని తాసిల్దార్ టీ. కరుణాకర్ రెడ్డి తెలిపారు. 60 సర్వే నెంబర్ భూమిలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి 16.1 ఎకరాల భూమి ఉండగా ప్రస్తుతం సుమారు మూడెకరాల భూమి మాత్రమే స్వామివారి ఆధీనంలో ఉందని ఎండోమెంట్ అధికారులు తెలపడం గమనార్హం. ప్రస్తుతం అధికారులు నిర్వహించిన సర్వే ద్వారా వచ్చే నివేదికతో పాటు ఎండోమెంట్ శాఖ పరిధిలో ఉన్న రికార్డులను పరిశీలించి పూర్తిస్థాయి తుది నివేదికను రెండు రోజుల్లో జిల్లా ఉన్నతాధికారులు అందజేస్తామని తాసిల్దార్ తెలిపారు. ఇదిలా ఉండగా ఆలయ భూములు అన్యాక్రాంతమైన విషయం వెలుగులోకి రావడం, దీనిపై అధికారులు సర్వే నిర్వహించడంతో మండలంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఈవో రామకోటేశ్వరరావు ఎండోమెంట్ విఆర్ఓ శ్రీనివాసరావు రెవెన్యూ శాఖ ఆర్ఐ జగదీష్ సీనియర్ అసిస్టెంట్ రఘు ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్స్ వెంకటేశ్వర్లు ,సత్యం, నాగరాజు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న సొంతింటి కల

## (మొదటి పేజీ తరువాయి..)

గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు. మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గ గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి ృ, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు మండల అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై విచారణ సాకుతో తెలంగాణ అస్తిత్వంపై దాడి..

**కాంగ్రెస్‌పై మండిపడిన బీఆర్ఎస్ శ్రేణులు**



*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*

కాళేశ్వరంపై విచారణ సాకుతో తెలంగాణ అస్తిత్వంపై దాడి చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసుదన్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం బైపాస్‌రోడ్డు రాంలీల పంక్షన్ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. జాతీయ రహదారి పై బైఠాయించి బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ మాట్లాడారు. కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకేళ్లే కుట్ర చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకీ అప్పగించడం వెనుక పెద్దకుట్ర నడుస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ నివేదిక తప్పులతడక అని, సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది అని బీడువారిన భూములకు నీళ్లిచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు అని పేర్కొన్నారు. కాళేశ్వర ప్రాజెక్టు అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్‌లు, 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 530 మీటర్లకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నిటి ఉపయోగం అని అన్నారు. ఇంత పెద్ద కాళేశ్వర ప్రాజెక్టులో కేవలం ఒక బ్యారేజీలోని 100 పిల్లర్లలో 3 పిల్లర్లు కుంగాయని కాంగ్రెస్ పార్టీ రాద్ధాంతం చేస్తున్నారు అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయి అని అన్నారు. కమిషన్ల పేరుతో ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసే ప్రయత్నాలను తప్పకుండా ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం అని వారు అన్నారు. 6 గ్యారంటీలు, 420 హామీల అమలు మరిచి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, అన్ని వర్గాలకు అన్యాయం చేస్తోంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ జడ్పీటీసీ యండపల్లి ప్రసాద్, బబీఆర్ఎస్ పార్టఈ మండల ప్రధాన కార్యదర్శి పేరం వెంకటేశ్వర్లు మాజీ వైఎస్ ఎంపీపీ దరగయ్య, సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయకులు, గుడా సంజీవరెడ్డి, బాణోత్ కృష్ణ, బాణోత్ మోహన్, వీరన్న, అక్కినపల్లి వెంకన్న, మైబెల్లీ సాహెబ్, శంకర్‌రాజు, మేకల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గన్నారు.

# నేరాలు-దారుణాలు

## సోలార్ పథకం వినియోగదారులకు ఎంతో లాభం

## ట్రాన్స్‌కో ఎస్ఈ, డిపిఓ వెల్లడి



*తల్లాడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

మోడల్ సోలార్ పథకంపై ప్రజలు పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలని ట్రాన్స్ కో ఎస్ఈ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత విజ్ఞప్తి చేశారు. మంగళవారం మోడల్ సోలార్ గ్రామం క్రింద అన్నారుగూడెంలో జరిగిన కార్యక్రమంలో సోలార్ పథకం జిల్లా మేనేజర్ అజయ్‌కుమార్, ఏడిఈ సతీష్, ఎంపిడిఓ సురేష్‌బాబు, ట్రాన్స్ కో ఏఈ రాయల ప్రసాద్ వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సూర్య ఘర్, ముక్త్ బిజ్‌లి పథకంలో ప్రతి జిల్లాలో మూడు నాలుగు గ్రామాలను ఎంపిక చేయగా అందులో అన్నారుగూడెం ఒకటని, ఐదు వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామాలనే ఈ పథకంలో ఎంపిక చేయడం జరిగిందని గుర్తు చేశారు. సోలార్ విద్యుత్ శక్తిని తగ్గించి సోలార్ వెలుగులు పొందటం ద్వారా వినియోగదారుడికి ఎంతో ఖర్చు తగ్గుతుందని, కేంద్ర ప్రభుత్వం సబ్సిడి మంజూరు చేస్తుండగా బ్యాంకులోఋణం కూడా మంజూరు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ, డిపిఓ చేతుల మీదుగా మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం



*తల్లాడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 24 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల మండల బిసి సంఘం అధ్యక్షుడు గోగుల రాఘవ ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్‌లో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేయడంలో విజయవంతమైందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



*తల్లాడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కమిటి వేసి, దీనిపై సిబిఐకి లేఖ వ్రాయడం పట్ల మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తల్లాడలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రింగ్ రోడ్డు సెంటర్ వద్ద మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పథకం ప్రకారం కేసీఆర్‌ను అబాసుపాలు చేయడం కోసం కేసును సిబిఐకి అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా శ్రీనివాసరావు, డి.వెంకటలాల్, పెరిక నాగేశ్వర రావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, వనిగండ్ల అశోక్, గుండ్ల నాగయ్య, షేక్ ఈసుబ్ పాల్గొన్నారు.

### కృష్ణారెడ్డిని పరామర్శించిన సండ్ర...

తల్లాడ మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఇటీవల ఆయన సతీమణి రామతులశమ్మ మృతి చెందగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కృష్ణారెడ్డిని పరామర్శించారు.

# ఘనంగా కుంకుమ పూజ, అన్నదానం







*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 02 (ప్రభాత వార్త )*

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమలాయపాలెం ఎలువారిగూడెం గ్రామంలో! ఎన్నారై కాంగ్రెస్ కన్వీనర్ యల్మా రెడ్డి నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి!! ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు!! గణేష్ మండపం వద్ద మంగళవారం!!!గ్రామస్తులు ఘనంగా కుంకుమ పూజను నిర్వహించారు. పూజారి పమ్మి వీరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన సాముహిక పూజల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరంలో నాయకు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని యల్మారెడ్డి అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట్ల యమునా రెడ్డి, కంచాల పెద్ద బద్రారెడ్డి, దొంగల ఉపేందర్ రెడ్డి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సభ్యులు గుగులోత్ నరసింహా, బహుసింగ్, కుమార్, నరేష్ ,శ్రీకాంత్, ఉపేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు రేఖ వినోద్ కుమార్, దిండు గోపి, ఈల పొంగ అశోక్, రాజు, అన్నదాన కార్యక్రమానికి టెంట్ హౌస్ ఏర్పాటుచేసిన పోసూరి శ్రీనివాస్ నర్మదా దంపతులు సహకరించారు.

## నూతనకల్‌లో గణనాధుడి ఊరేగింపు

*తల్లాడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*



మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గణనాధుడి విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు. ఆరు రోజుల పాటు గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం మంగళవారం నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా అడపా అనిల్, గణేశుల రవి ఆధ్వర్యంలో గ్రామంలోని యువత ఊరేగింపులో కోలాట నృత్యాలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పువ్వాళ్ళ రామారావు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు తగవు

*కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*

కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట మాజీ ముఖ్య మంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో చేస్తున్న కుట్ర పూరిత వైఖరిని నిరసిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం కామేపల్లి లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, వద్దురా బాబు కాంగ్రెస్ పాలన, బిఆర్ఎస్ జిందాబాద్, కేసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వారు నినాదాలు చేసారు. అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షు లు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసిఘోష్ కమిషన్ పేరుతో ఉద్యమ నేత కేసీఆర్ ను అప్రతిష్ట పాలు చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తే తెలంగాణలో మరో ఉద్యమం తప్పదని వారు తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని రైతులు కేసీఆర్ పాలనే బాగుందనే విషయాన్ని మాట్లాడుతుంటే జీర్ణించుకోలేని రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని తీవ్రంగా మండి పడ్డారు. కాళ్లేశ్వరం ప్రాజెక్టు పేరుతో సిబిఐ కి విచారణ కోసం అప్పగించడాన్ని తీవ్రం గా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కొనకంచి శంకర్, బన్సీ, హేమ్లు, చిప్ప లపల్లి శ్రీనివాస్ రావు, ఆదూరి ప్రసాద్, జల్లి రాములు, మంగు నాయక్, ముత్తిబో యిన రామ్మూర్తి, బత్తుల పుల్లయ్య, భగవా న్, మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి, అజ్మీరా కుమార్, చిపల్లపల్లి పుల్లయ్య, మంచాల వెంకన్న, ముత్యం రామకృష్ణ, పుచ్చకాయల ఉదయ్ కిరణ్, రాము, దేవేండ్ల కృష్ణయ్య తదితరులుపాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా ఏక్ పెడ్ మాకి నామ్ కార్యక్రమం

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సందేళ్ళ రామాపురం ప్రాథమిక పాఠశాల నందుహెడ్ మాస్టర్ మాన్ సింగ్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులచే మొక్కలు నాటే కార్యక్రమం ఏక్ పేడ్ మాకి నామ్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో స్కూల్ కాంప్లెక్స్ హెడమాస్టర్ లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి మొక్కల పెంపకం పై శ్రద్ధ పెట్టడం కొరకు భారత, తెలంగాణ ప్రభుత్వం ప్రతి పాఠశాలలో ఇంటి వద్ద ప్రతి తల్లి వాళ్ళ పిల్లలతో కలసి మొక్కలు నాటాలి అని తెలియజేశారు .అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు వాళ్ళ తల్లులు ఉపాధ్యాయులు



విద్యార్థులు కలసి మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయురాలు శిరీషాబాయి,సిఆర్పి నరేష్, పాల్గొన్నారు.

# రేవంత్ దెబ్బకు బిజెపి ధమాల్

## -కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి లేఖ వ్రాసిన డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

కాలేశ్వరం పై సిబిఐ విచారణ కోరుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడంతో బిజెపికి దిమ్మ తిరిగిపోయిందని బిజెపి పని ధమాల్ అని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుగులేని అస్త్రాన్ని బీజేపీపై సంధించారనీ, ప్రస్తుతం కుడితిలో పడ్డ ఏలుక మాదిరిగా బిజెపి పరిస్థితి తయారైందని రాహుల్ గాంధీకి రాసిన తన లేఖలో వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సిబిఐ తన విచారణలో టిఆర్ఎస్ నేతలు దోషులని తేలిస్తే టిఆర్ఎస్ ఖేల్ ఖతమనీ, కేంద్రంలోని భాజపా ప్రభుత్వం సత్వర విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే తెలంగాణలో భాజపాకి కూడా నూకలు చెల్లినట్లేనని, తెలంగాణలో భాజపా అడ్రస్ గల్లంతవుతుందని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బకు భాజపా టిఆర్ఎస్ లు రెండూ తెలంగాణలో ధమాలేనని డా.బూసిరెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై విచారణకు సిబిఐ కి రాష్ట్ర ప్రభుత్వం అప్పుజెప్పడంపై డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి స్పందిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి రాసిన లేఖలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చర్యను అభినందిస్తూ పై విషయాలను ఉటంకిచారు.

# యూరియా కోసం ధర్నా చేసిన రైతాంగం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

గత నాలుగు రోజులుగా యూరియా లేక ఇబ్బంది పడుతున్న రైతాంగం మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సొసైటీ సిబ్బందిని బయటకి తీసుకువచ్చి గేట్లు మూసివేసి యూరియా కోసం ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ .. వరిచేలు రెండో కోట ముందు వేయడానికి వచ్చిన ఇంతవరకు చాలామందికి యూరియా దొరకడం లేదని, అలాగే అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి చేలలో మొక్క మొదలు వేయటానికి కూడా యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అట్లాగే యూరియా ఎప్పుడు వస్తుందో అనే సమాచారం తెలియక ప్రతిరోజు పనులు పోగొట్టుకుని రైతాంగం తిరగవలసి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. కాంప్లెక్స్ ఎరువు కట్టలు కూడా బయట విపరీతమైన రేటు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఏవో నవీన్ కుమార్ హామీ మేరకు రైతాంగం ధర్నా విరమించారు. రైతంగం అంతా కలిసి ఏవో,



సొసైటీ సీఈఓ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతాంగం ఎరువు కట్టలతో లింకు మందులు అమ్మకుండా చూడాలని కోరారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారో పట్టా ఆధారంగా ఎరువు కట్టలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ధర్నా ప్రశాంతంగా జరగడానికి సహకరించిన సీఈఓ బిందుకు, ఇతర అధికారులు గంగరాజు, సురేషు, నాని లకు రైతాంగం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసు, కే.ప్రవీణ్, మట్ట గంగరాజు, విరాట్, పి.మల్లమ్మ, కే.వెంకటేష్, పి.లక్ష్మి, పి.కమల, ఎస్.మహేష్, బి.సారయ్య, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు భవిష్యత్తు కార్యాచరణ

**సారపాక, ప్రభాతవార్త :**

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ సారథ్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో లంబాడాలపై జరుగుతున్న దుష్ప్రచారలను తిప్పికొట్టేందుకు భవిష్యత్ కార్యాచరణను ప్రకటించుకోవడం జరిగింది. త్వరలో 4వ తేదీన అందరి పార్టీల అతీతంగా కులాల సంఘాల అతీతంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, మాజీ మంత్రి రవీందర్ నాయక్, రిటైర్డ్ ఆఫీసర్ అధికారి రఘునాథ, ప్రొఫెసర్ అశోక్, సంపత్ నాయక్, ఓయూ బంజారాల గాంధీ రవీందర్ నాయక్,జనసేన విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాత్ కుమార్



జాదవ్,గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గణేష్ నాయక్, సేవాలాల్ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ నాయక్, ఉస్మానియా ప్రొఫెసర్ అశోక్ రాథోడ్,మాజీ సమాచార హక్కు కమిషనర్ శంకర్ నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తో రోకో

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణా రాష్ట్ర సాధకులు రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కాళేశ్వరం వంటి మహోన్నత ప్రాజెక్ట్ ను కట్టి తెలంగాణా సాగునీటి గోస తీర్చిన అపర భగీరదుడి పై అపవాదులు వేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తెలంగాణా ప్రజలు క్షమించరని, సీబీఐ ఎంక్విరీ ఆలోచన తక్షణమే నిలిపి వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న ఏ రాష్ట్రం లోఅయిన అవినీతి రాజ్యమేలుతోందని, అందరూ వాళ్ళకి లాగే అవినీతి పరులుగా ఉంటారనుకొను కోవటం ఈ ప్రభుత్వాన్ని నడిపేవారి అవివేక తత్వానికి నిదర్శనం అని ఎన్నో ఏండ్లుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతం నీళ్లు లేక భూములు సేద్యానికి నోచుకోక ఎడారిగా మారిన తెలంగాణా ను రాష్ట్రం ఏర్పడిన కొన్ని నాళ్లకే ప్రాజెక్టు లు కట్టి ఎడారిగా ఉన్న తెలంగాణా ను అన్నపూర్ణ గా మార్చిన ఘనుడు కేసీఆర్ అని ఆయన కట్టిన అద్భుత మైన ప్రాజెక్టు కాళేశ్వరం పై కపట నాటకాలతో ఈ ప్రభుత్వం కమిషన్ పేరు తో కొన్నాళ్ళు కాలయాపన



చేసి ఇప్పుడు సీబీఐ పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తో కుమ్మక్కై కొత్త నాటకానికి తెర లేపారని ఇది ముమ్మాటికీ కక్ష పూరిత మైన చర్యగా పరిగణిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు, వాగే వెంకటేశ్వరావు, దామెర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, తంత్రంపల్లి వెంకటేశ్వరావు, జంగిటి రాము, ఆకుల అనిల్, సోడే సురేష్, కుంజా నాగేశ్వరరావు, నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.




# 01 అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాచలం ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) భద్రాచలం నందు 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను కామర్స్ విభాగములో 01 అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జాన్ మిల్టన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని, ఎస్టీ,ఎస్సీ అభ్యర్థులు పీజీలో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులని,పీహెచ్.డీ/నెట్/స్లెట్/సెట్ మరియు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారంలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు ఈనెల 4వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు అందించిన వారి దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందని, దరఖాస్తు తో పాటు పదవతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ మార్కుల జాబితా పీహెచ్.డీ/నెట్/స్లెట్/సెట్ సర్టిఫికెట్, కులం సర్టిఫికెట్ మరియు టీచింగ్ అనుభవం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను జత జత చేయాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల ఆరవ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ రామచంద్ర ఆర్ట్స్ సైన్స్ కళాశాల (ప్రభుత్వ) కొత్తగూడెంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూ హాజరు కావాలని ఆయన కోరారు.

# సెప్టెంబర్ 3 తేదీన ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3 తేదీన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు మేధావులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కనీసం విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లో విఫలమైందన్నారు. అద్దె భవనంలో ఉంటున్న గురుకుల పాఠశాలల కు సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని, భద్రాచలం కేంద్రం గా ఉన్న జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న డీఈఓ ఎంఈఓ పోస్ట్ భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సంపత్ చందర్రావు కుమార్ రాజేష్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కుట్ర నుండి కాళేశ్వరాన్ని కాపాడుకుందాం...!!

**- ప్రజల దృష్టి మరల్చడం కోసమే ఘోష్ కమిషన్ నివేదిక...!!**

**- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన...**

కొత్తగూడెం/సుజాతనగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:





రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను రేవంత్ రెడ్డి ప్రభుత్వం హడావిడిగా అసెంబ్లీలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ప్రవేశపెట్టిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఖండిస్తూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనతో మంగళవారం మండల కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సుజాతనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడనుండి సజాత్ నగర్ మెయిన్ రోడ్డు వరకు భారీ మోటార్స్ సైకిల్ ర్యాలీ నిర్వహించి నిరసనను తెలియజేశారు. మండల పార్టీ శ్రేణులతో కలిసి బైఠాయించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చా రాజకీయాలకు పాల్పడుతుందని ఆగ్రహించారు కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని కంపార్ట్మెంట్లు పనిచేస్తున్నాయని, 665 పేజీలున్న నివేదికపై మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకుండా, రాజకీయ కుట్ర కోణంలో రాష్ట్ర ప్రజలందరూ అసెంబ్లీని చూడకుండా నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టును సీబీఐకి అప్పగించడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు..?? సిబిఐ ఈడీలతో దేశ రాజకీయాల్లో అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉంది అన్నారు రేవంత్ రెడ్డి ఎన్నికలు వస్తున్నాయి అంటేనే ఈ సిబిఐ ఈడీలతో దాడులు చేస్తున్నారు రాజకీయ పొందుతున్నారని చెప్పిన రేవంత్ రెడ్డి అర్ధ రాత్రికి రాత్రి కాళేశ్వరం కేసు ను సీబీఐ కి ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. ఆంధ్ర బనకచర్ల కు ల్యాండ్ క్లియర్ చేసేందుకే మోడీ చంద్రబాబు రేవంత్ చేతులు కలిపి పన్నిన దుష్టపన్నాగమే ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ గారు 10 సంవత్సరాల పరిపాలన కాలంలో మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేస్తే కేవలం 18 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని కేసీఆర్ గారు తొలి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడున్నర లక్షల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి సంక్షేమం ప్రతి గడపకు చేరింది అని మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో గద్దెనెక్కి చేసిన అప్పులతో తెలంగాణ రాష్ట్రంలో చేసింది ఏమిటి అని ప్రశ్నించారు. 20 నెలలుగా మేడిగడ్డను ఎందుకు రిపేరు చేయలేదని ప్రస్తుతానికి కూడా అక్కడ 10 లక్షల క్యూసెక్కుల నీరు ఉన్నా కూడా ఎందుకు కొట్టుకొని పోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏ రకంగా నైనా బురద చల్లాలని కేసీఆర్ గారి ప్రతిష్టాన్ని దెబ్బతీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు.. తెలంగాణ రాకముందు ధాన్యం ఎన్ని వేల మెట్టుకు తన్నులు పండింది నేడు ఎన్ని లక్షల మెట్రిక్ టన్నులు పండి తెలంగాణ ధాన్య భాండాగారంగా మారడానికి, అలాగే తెలంగాణ హార్దికంగా పురోగతి చెందడానికి కూడా కాళేశ్వరం ఉపయోగపడిందో ఈ యొక్క ఉదాహరణ చాలు కాళేశ్వరం ప్రాజెక్టు రైతాంగానికి ఎలా ఉపయోగపడిందో రైతాంగానికి తెలుసు అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టు మీద బురద జిల్లాలని ప్రయత్నిస్తే ఖచ్చితంగా తెలంగాణ రైతాంగ ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ మండల మాజీ రైతు సమరయ సమితి అధ్యక్షులు పెద్ద మల్ల నరేంద్ర ప్రసాద్ మాజీ మండల అధ్యక్షుడు హుస్సేన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు తుం పూరి రాములు మాజీ సర్పంచులు గూగులోతు నెహ్రూ బూరుగు ఈశ్వరయ్య బానోతు లక్ష్మణ్ నిర్మల కనుకొట్ల రాములమ్మ మార్చిని శ్రీకాంత్ దొడ్డి రవి కత్తి బాలకృష్ణ డాక్టర్ సాంబశివరావు ఇర్ఫాన్ జక్కుల పాల్గొన గూగులోతు ప్రసాద్ తమ్మిశెట్టి అశోక్ నున్న వెంకన్న మాలోత్ కుమార్ గూగులోతు సత్యనారాయణ మాలోతు భీముడు సిరివెల్లి లక్ష్మయ్య బండి అమృత రావు మాలోతు. రాందాస్ గాజుల కృష్ణ బానోత్ బాలాజీ నాయక్ చంద్రగిరి రామారావు చంద్రగిరి నరేందర్ శేషాద్రి కిషోర్ ఆవాల కార్తిక్ చల్లా నాగేశ్వరరావు గూని వెంకటేశ్వర్లు గుగులోత్ భీమా నాయక్ కసనబోయిన నరసింహారావు చిట్టి బాబు చింతాల శ్రీరామ్ గూగులోతు కృష్ణ గూని ఏఱు ఒర్సు విజయ్ షేక్ జహీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి ప్రజా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



నేడు జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి గారు జిల్లాలో ఉన్న ప్రధాన ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గం చూపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో గత ప్రభుత్వం అసంపూర్తిగా డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి అర్హులకు ఇవ్వకుండా నిరుపయోగంగా ఉన్నాయి. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ నీళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. చుంచుపల్లి సుజాతనగర్ ఇల్లందు చర్ల మండలాల్లో సుమారు వెయ్యి మంది పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు వారికి ఇంటి పట్టాలి ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని కోరారు. పోడు భూములకు పట్టాలిచ్చిన గిరిజనుల సాగు భూములలో కరెంటు సౌకర్యం మరియు సాగునీటి సదుపాయం కల్పించాలని అనుమతులు కోసం వెళ్తున్న సందర్భంలో ఫారెస్ట్ అధికారుల ఇబ్బందులను అరికట్టాలని అన్నారు. గోదావరి ముంపు నుండి భద్రాచలం ప్రాంత ప్రజలను కాపాడడానికి కరకట్ట నిర్మాణం పొడిగించాలి ఎత్తు పెంచాలి మొత్తం సూయిస్ రిపేరు చేయించి అవసరమైన నిధులు మంజూరు చేయాలి. అసైన్డ్ జంక్ సిపాయి అంబ సత్రం సీలింగ్ భూములను సాగు చేస్తున్న పేదలకు హక్కు పట్టాలు ఇవ్వాలి వారికి రైతు భరోసా పథకం కింద రుణాలు మంజూరు చేసి తోడ్పాటును అందించాలని కోరారు.జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించి,పారిశ్రామిక రంగంలో జిల్లాను అభివృద్ధి చేసి స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు.పై సమస్యలపై ముఖ్యమంత్రి గారు స్పందించి జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించండి

రుద్రంపూర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ జీ.వీరాస్వామి మంగళవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కోల్ ఇండియా లో ఏ విధంగా హై పవర్ కమిటీ వేతనాలు చెలిస్తున్నారో అదేవింగ కాంట్రాక్ట్ కార్మికులు కూడా హై పవర్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ హాస్పిటల్ ను నిర్మించి కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి అని కోరారు,మరియు ప్రతి నెల కాంట్రాక్ట్ కార్మికుడికి 26 వేల రూపాయల తగ్గకుండా వేతనం చెల్లించాలి అని కోరారు,మరియు కొత్తగూడెం ఏరియా లో ఉన్న పలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద చర్చించించడం జరిగింది,త్వరలోనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద జీఎం ని కలిసి వారికి వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా ఎఐటియుసి ముందుకు వెళ్తుంది అని



వివరించారు , ఈ సమావేశం లో ఎఐటియుసి ఏరియా సహాయ బ్రాంచ్ కార్యదర్శి జె.గట్టయ్య,సివిల్ పిట్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్,డిపార్ట్మెంట్ సలహాదారుడు కొవ్వూరీ రాజేశ్వరరావు, మరియు, పిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పంటలను ధ్వంసం చేస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:





గత 20 ఏళ్లకు పైగా సాగులో ఉన్న భూములను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం ఐ ఎఫ్ టి యు కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఫారెస్ట్ అధికారులు చర్ల, దుమ్ముగూడెం, పాల్వంచ, జూలూరుపాడు , మండల ప్రాంతాలలో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములలో చేతికొచ్చిన పంటను ధ్వంసం చేస్తూ తిరిగి ఆదివాసీలపై కేసులు నమోదు చేస్తున్నారని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పత్తి చేలు మొత్తం పిందె పడి కాయ దగ్గరికి వచ్చిందని నోటికి వచ్చిన పంటను గద్ద వచ్చి తనుకుపోయే విధంగా ఫారెస్ట్ వారు వచ్చి నాశనం చేశారని వారు అవేదన వ్యక్తం చేశారు. జూలూరుపాడు మండలం ఎలకలోడ్డు గ్రామానికి చెందిన మడిమే హిడ్మ 30 గుంటల భూమిని మొత్తం సర్వనాశనం చేశారని పాల్వంచ మండలం బంజర,చిరుతంపాడు, పడగొని గూడెం,భూమిని చర్ల దుమ్ముగూడెంలో రెండు వందల ఎకరాల భూములలో పంటలను మొత్తం సర్వనాశనం చేశారని, పైగా ఏడుగురు మహిళలపై కేసులు నమోదు చేశారని ఈ దురంకార చర్యలు మానుకోవాలని వారన్నారు. అటవీ హక్కుల చట్టం,పిసా తీర్మానాలను ఉల్లంఘిస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పంట నష్టం పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జాతి వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు . ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపకపోతే న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సత్యమ్మ, సారమ్మ, ముత్తమ్మ, లింగయ్య, నాగయ్య, కొమరయ్య, అనిల్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ తిరుమల రావు

కొత్తగూడెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



సింగరేణిలో జనరల్ మేనేజర్(ఈ ఎం) సిహెచ్పి గా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈ ఎం) గా నియామకమైన ఎం.తిరుమల రావు మంగళవారము కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరెక్టర్(ఈ ఎం) ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరక్టర్(ఈ ఎం) ఎం.తిరుమల రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## భక్తాంజనేయస్వామి ఆలయంలో వరసిద్ధి వినాయక నవరాత్రి పూజలు

**ములకలపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండల కేంద్రంలో శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక మండపంలో గణేష్ ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సీఎన్ టెండర్స్ ఆధ్వర్యంలో కొండవీటి రాజారావు దంపతులు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా సభ్యులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో అన్నదానంలో పాల్గొన్నారు.






## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్, హరీష్‌లపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత 21 నెలలుగా కేసీఆర్, హరీష్ రావులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక అంబేద్కర్ సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు భూక్య చందు నాయక్ తదితరులు మాట్లాడుతూ 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ తెలంగాణను సస్యశ్యామలం చేయాలనే తపనతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడానికి సంకల్పించగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఈ ప్రాజెక్టును కట్టకుండా ఆపాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే కేసీఆర్ ను భవిష్యత్ తరాలు మర్చిపోరని కుట్ర, కుయుక్తులు పన్నుతూ ఎలాగైనా ఈ ప్రాజెక్టును కట్టకుండా అడ్డుకోవాలనె ఉద్దేశంతో కోర్టులలో కేసులు వేసినా గాని అవన్నీ లెక్కచేయకుండా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేయడం జీవించుకోలేని కాంగ్రెస్ పార్టీ 2023 లో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఈ 21 నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ కేసీఆర్, హరీష్ రావులు లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి 86 వేల కోట్ల రూపాయల ఖర్చు అయితే లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని పిసి గోష్



కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు మద్దతుగా కమిషన్ రిపోర్టులు తయారు చేయించుకోవాలని చూసినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు ఈ కేసు సిబిఐకి ఇవ్వడం హాస్యాస్పదమని, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎటువంటి అవినీతి జరగలేదని కెసిఆర్, హరీష్ రావులు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ కి కాకపోతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ దర్యాప్తు సంస్థకు అయిన ఈ కేసును అప్పగించవచ్చని, ఈ విషయంలో ఎటువంటి విచారణకైనా సిద్ధమని, ఈ ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, తెలంగాణను పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు బినామీ అని, కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని బూచిగా చూపించి గోదావరి జలాలను తెలంగాణ నుండి ఆంధ్రకు తరలించి బనకచర్ల ప్రాజెక్టును ఆంధ్ర ప్రభుత్వం నిర్మించుకోవడానికి సహకరిస్తున్నాడని, చంద్రబాబుకి గురుదక్షిణ గా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంత రాద్ధాంతం చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధుతపస్వి, భూక్య చందు నాయక్, సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, మహమ్మద్ నయీమ్, కందుకూరి నరేష్, కందుకూరి సునీత, అజ్మీరా ముఖేష్, దాసరి సురేష్, నడిగట్ల రంజిత్, షేక్ షరీఫ్, యాంగ్రాతి రాజేష్, వరపర్ల జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న పెద్దమ్మతల్లి ఆలయంలో చండీహోమం

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**





శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం అదివారం ఉదయం 6 గంటల నుండి జరుపు జరుపబడును అని ఆలయ ఏవో రజని కుమారి తెలిపారు. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందిగా అదేరోజు గాని రూ. 2511 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు సమోదు చేసుకోవలెను. చండీహోమం లో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రవసారములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, అడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరని కోరారు.

### - దసరా ఉత్సవములలో సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం దరఖాస్తులకు ఆహ్వానం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించబడు శ్రీ దేవి శరన్నవరాత్రి (దసరా) మహోత్స వములలో సాంస్క ృతిక కార్యక్రమముల నిమిత్తం ఆసక్తి గల కళకారుల నుండి దరఖాస్తులను స్వీకరించబడును. దసరా ఉత్స వములలో సాంస్క ృతిక కార్యక్రమముల నిమిత్తం ఆసక్తి గల కళాకారులు ఈనెల 5వ తేదీ లోపు తమ దరఖాస్తులను దేవస్థాన కార్యాలయంలో అందజేయగలరు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

**ఆళ్లపల్లి 02 సెప్టెంబర్ ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. బాబు రావు మంగళవారం తనిఖీ చేశారు. గ్రామాలలో ఉన్న ఎరువులు దుకాణాలను అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీ విధానం సక్రమంగా జరుగుతుందా లేదా నేరుగా రైతులను అడిగి తెలుసుకోవడం జరిగిందని రైతులకు యూరియా వస్తుందని రైతులుకు అందజేస్తామని ఎవరూ ఆధర్యపడవద్దని అన్నారు.నానో యూరియా నానో డి ఏ పి ఎలా వాడాలో నేరుగా రైతులకు చెప్పడం జరిగిందని నాననో యూరియా నానో డిఏపి ఎరువులు తక్కువ ఖర్చులతో రైతులకు ఉపయోగ పడుతుందని పంటలకు మెరుగైన మంచి పోషకాలు భూమి మంచి



ఆరోగ్యంగా ఉంటుందని రైతులు సమతుల్య ఎరువులు వినియోగించడం ద్వారా పంటలు మెరుగైన దిగుబడులు సాధించొచ్చని అన్నారు. శాస్త్రీయ పద్ధతులు అనుసరించే నానో యూరియా డి ఏ పిఎరువులు తయారు చేయడం జరిగిందని పంటలు వేసుకునే భూములు దెబ్బ తినకుండా ఈ ఎరువుల వల్ల కాపాడుకోవచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

**ములకలపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :**



ఏపీ డిప్యూటీ సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా ములకలపల్లిలో జనసేన పార్టీ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు ఇనుకుర్తి రాము ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. 50 మంది జనసైనికులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ గనియ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన జనసైనికులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి బ్లడ్ కాంప్ నిర్వాహకులతో ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలు ఎవరికి రక్తం అవసరమైనా ముందు ములకలపల్లి మండలానికి అందించాలని వారిని కోరారు. అనంతరం జనసైనికులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జగన్నదపురం, ములకలపల్లి ప్రధాన సెంటర్లో బైక్ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, ఉపాధ్యక్షులు చెన్నారావు, వినీత్, ఎస్ కె.రఫీ, షేక్ సుభాని, శేఖర్, రాము, సురేష్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, పవన్, రమేష్, నాగబాబు, సూరిబాబు, బాషా, సాయిప్రకాష్‌పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగసభను జయప్రదం చేయండి

### - రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీ బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో పర్యటించనున్నారని, అక్కడ జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణం పరిధి అయ్యప్పనగర్ లోని రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... చంద్రుగొండ మండలం జెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ గృహాల గృహప్రవేశాలను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు లక్ష మందితో భారీ బహిరంగసభలో ప్రసంగిస్తారని అన్నారు. జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,



పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రేణుక చౌదరి లతో పాటు పలువురు మంత్రులు, శాసనసభ్యులు పాల్గొననున్నారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలనీ కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు జలీల్, మెంబెర్ బాదార్ల జోషి కుమార్, ఎల్డియంకోఆర్డినేటర్ బద్ది కిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, ఎడిఇ వెంకటేశ్వర రావు, చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, సందు ప్రభాకర్, గంగిరెడ్డి భువన సుందరరెడ్డి, కలగట్ల నాగిరెడ్డి, సామా వెంకటరెడ్డి, ఇట్టబోయిన రాజశేఖర్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, తుమ్మల శివారెడ్డి, షేక్ బాషా, పాకలపాటి రోశయ్య చౌదరి, వాసుమల్ల సుందరరావు, మస్నా శ్రీనివాస్, కటుకూరి శేఖర్, గంధం నరసింహరావు, యర్రంశెట్టి మధు, భూక్యా గిరి ప్రసాద్, బండి నాగరాజు, సాంబయ్య, కొత్తపల్లి రవి పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రలో బీసీ రిజర్వేషన్లు ఒక మహత్తర ఘట్టం.. : సూరం శెట్టి కిషోర్

*మధిర సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

బీసీలకు న్యాయం చేస్తూ, 50!! పరిమితిని ఎత్తివేసి 42!! రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూ్నరశెట్టి కిషోర్, బిసి కమిటీ అధ్యక్షుడు బిట్ర ఉద్దండు అన్నారు. ఈ విషయమై నియోజకవర్గ పరిధిలోని బీసీ నాయకులతో కలిసి మమంగళవారంమధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్లపై మండల పట్టణ బీసీ సెల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడు తూబీసీలకు ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పాస్ చేయడం చరిత్రాత్మకం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ తీర్మానం బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ, సామాజికఆర్థిక రంగాల్లో కొత్త అవకాశాలకు నాంది పలుకుతోంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మధిర మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు..

*మధిర సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*


దివంగత సీఎం డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి మహానేత అని వివిధ పార్టీల నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు కొనియాడారు. మధిర పట్టణంలోని వైయస్సార్ చౌరస్తాలో మంగళవారం వైయస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అని అన్నారు. ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని తెలిపారు. నాడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరువలేనివని, నాటి పాలన సువర్ణ యుగం అని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన ఆరోగ్యశ్రీ,108, 104, ఫీజు రీయంబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని తెలిపారు. ఆయన పథకాలతో లబ్ధి పొంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా లక్షలాదిమందికి గుండె ఆపరేషన్లు వంటి అనేక వైద్య సేవలు పొంది ప్రాణాలు దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై కేర్ ఆస్పత్రి అధినేత జంగా ప్రవీణ్ రెడ్డి, టివి రెడ్డి, శీల పాల్గొన్నారు..



## మండళలో యూరియా పంపిణీని పరిశీలించిన..వ్యవసాయ అధికారి.

*బోనకల్, ప్రభాతవార్త :*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో యూరియా పంపిణీ కార్యక్రమాన్నీ పర్యవేక్షి ంచిన ..సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర స్వర్ణ విజయ చంద్ర.మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్..రైతులు యూరియాను అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని, అలాగే యూరియాను ఒకేసారి కాకుండా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని పేర్కొన్నారు. సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, సేల్ రిజిస్టర్లు,పాస్ మిషన్ పరిశీలించారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సి న అవసరం లేదని తెలిపారు. అదే విధంగా రైతులకు నానో యూరియా వాడకం పై అవగాహన కల్పించారు, నానో యూరియా వాడటం ద్వారా 80 నుంచి 85 శాతం నత్రజని వినియోగ సామర్థం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చు అని పేర్కొన్నారు.అధిక వర్షాల కారణంగా ముంపుకు గురైన పత్తి, వరి మరియు వివిధ పంటలలో ముందుగా నిలిచి ఉన్న వర్షపు నీటిని చిన్న చిన్న కాలువలు ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేసుకోవాలి అని తెలియజేశారు.వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మ ధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 10 గ్రాములు లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సెక్రటరీలు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కేసీఆర్ పై కుట్ర అంటే తెలంగాణ పైన కుట్రే

**బీజేపీ,కాంగ్రెస్ కలిసే కాళేశ్వరంపై డ్రామాలు**

**భట్టి విక్రమార్క అంటే అవినీతికి కేరాఫ్ అడ్రస్**

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**

*మధిర సెప్టెంబర్ 2 ప్రభాతవా*

కాళేశ్వరం ప్రాజెక్టుపై అవినీతి ఆరోపణలు తో మాజీ సీఎం కేసీఆర్ పై తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిచేస్తున్న కుట్రలకు నిరసనగా నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ, బిజెపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, కెసిఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండం అయితదన్నారు. కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు. సిబిఐకి కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేసే కుట్ర జరుగుతుందని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి ఆడుతున్న నాటకం చేస్తున్న కుట్రనే అని విమర్శించారు.బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదు అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన త్యాగాలైనా చేస్తామని లింగాల కమల్ రాజు అన్నారు. భట్టి విక్రమార్క అంటే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అని, జాలిమూడి ప్రాజెక్ రూ.126 కోట్లతో కట్టి ఐదు ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వట్లేదని తీవ్ర విమర్శలు చేశారు. అటువంటి వ్యక్తి కెసిఆర్ గారిపై మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవ చేశారు.. ఈ కార్యక్రమంలో మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






## బాణాపురంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**పేదల కోసం శ్రమించిన మహానేతకు కాంగ్రెస్ గ్రామ శాఖ ఘన నివాళి •**

*ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 2:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బాణాపురం గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. పేదల భరోసాగా నిలిచిన వైఎస్సార్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కళ్యాణ రాంబాబు మాట్లాడుతూ – "పేదల చదువు కోసం ట్రిబుల్ ఐటీలు, పేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రోగుల రవాణా సౌకర్యాల కోసం 108 వాహనాలు. ఇలా పేదల బాధలు ముందుగానే గుర్తించి పరిష్కారాలు చూపిన మహానేత వైఎస్సార్. ప్రజల పక్షాన అచంచలంగా నిలిచిన ఆయనకు ఇవే మా హృదయపూర్వక నివాళులు" అని అన్నారు. గ్రామ కాంగ్రెస్ నివాళి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల అప్పి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్న పూర్ణచంద్రరావు, కోలేటి బాబు, మరికంటి వెంకటేశ్వర్లు,మరికంటి బాబు,యంద్రతి వెంకటప్పయ్య,శీలం శ్రీను, బొడ్డు బొందయ్య, సురుగు వెంకటేశ్వర్లు, బెందు లక్ష్మణ్, మేడి సుధాకర్, మెట్టి రమేష్, కర్నె లక్ష్మయ్య, మరియు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఆయన ఆలోచనలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయని వారు పేర్కొన్నారు.

## పి హెచ్ సి లో బెడ్స్ లేక అల్లాడుతున్న రోగులు ..

**వైరల్ జ్వరాలతో కిక్కిరిస్తున్న ఆరోగ్య కేంద్రం.**

**కుర్చీల ల్లోనే సెలైన్ ఎక్కిస్తున్న పరిస్థితి ...**

**బెడ్స్ పెంచాలంటూ పలువురు విజ్ఞప్తి ...**

*చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 2*

ఇటీవలే కురిసిన వర్షాలకు మండలంలో విజృంభిస్తున్నసీజనల్ వైరల్ జ్వరాలకు స్థానిక పిహెచ్ సి రోగులతో కిక్కిరిసిపోతుంది ..రోజుకు వందల సంఖ్యలో ఒపి ఉండటం నిత్యం రోగులు వందల సంఖ్యలు వస్తుండటంతో బెడ్స్ సరిగా సరిపోక నానా అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది పి హెచ్ సి లో కేవలం 6 బెడ్లు మాత్రమే ఉండటంతో సెలెను ఎక్కించుకోవాలంటే చెట్ల కిందనో కుర్చీలలోనూ రోగులను పడుకోబెట్టి చలన ఎక్కించుకొని ఎక్కిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి అదేవిధంగా ఇంజక్షన్ల కోసం పదుల సంఖ్యలో రోగులు రావడం తో కనీసం కూర్చోవడానికి కూడా లేదని తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా రోగులకు తగిన విధంగా పి హెచ్ సి లో సరిపోను బెడ్స్ సౌకర్యం కల్పించాలని మండల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు



# పలు పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

- వర్షాల నేపథ్యంలో పోషక లోపాలు
- చీడ పీడలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు
- అధిక దిగుబడి సాధించేలా మెలుకువలు
- అధిక మోతాదులో మందులు వాడొద్దని సూచన
- కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:



బుర్గంపహాడ్ మండలంలో ఆగస్టు మాసం లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యం లో వరి, పత్తి పంటకు వివిధ రకాల పోషక లోపాలు, చీడపీడలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు తాతారావు, కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శివ, హరిచంద్ర తెలిపారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మొరంపల్లి బంజర, సంజీవరెడ్డిపాలెం గ్రామాలలో వరి, పత్తి పొలాలను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలను వివరించారు. సకాలంలో గుర్తించి నివారించడం ద్వారా పంట నష్టాన్ని నివారించవచ్చని అధికారులు సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి వివరించారు.

## - వరి పంటలో గుర్తించబడిన ప్రధాన సమస్యలు

**మురుగునీటి తొలగింపు:** పొలాల్లో నిలిచి ఉన్న వర్షపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.

**ఎరువుల యాజమాన్యం:** బ్యాక్టీరియా ఎండు తెగులు, కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు

## పోషక లోపాల నివారణ:

**జింకు లోపం:** జింక్ సల్ఫేట్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**పొటాష్ లోపం:** ఎకరానికి 25 కిలోల పొటాష్ను వెదజల్లాలి.
లీటరు నీటికి 5 గ్రా. 19:19:19 మిశ్రమం లేదా
2 మి.లీ. నానో యూరియా/నానో డీఏపీ పిచికారీ చేయాలి.

**బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణ:** కాపర్ ఆక్సీక్లోరైడ్ 600 గ్రాములు మరియు ప్లాంటోమైసిన్ 60 నుండి 80 గ్రాములు కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి.

**కాండం తొలుచు పురుగు నివారణ:** కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 కిలోల చొప్పున వెదజల్లాలి. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పౌడర్ అయితే 400 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలి.



**అగ్గి తెగులు నివారణ:**

**మొదటి దశ:** ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథయోలెన్ 1.5 మి.లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా ట్రైసైక్లోజోల్ + మాంకోజెబ్ 22.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**రెండవ దశ:** ట్రైసైక్లోజోల్ + ప్రొపికోనజోల్ 250 మి.లీ. ఎకరానికి పిచికారీ చేయాలి. తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు: ట్రైసైక్లోజోల్ + పికాక్సీస్ట్రోబిన్ 400 మి.లీ. లేదా టెబుకోనజోల్ ట్రెఫ్లాక్సీస్ట్రోబిన్ 80100 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలి.

పత్తి అధిక వర్షాల వల్ల వడ తెగులు వస్తే లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ పిచికారీ (వారంలో 2 సార్లు),పంట కోలుకోవడానికి లీటరు నీటికి 5-10 గ్రా, మల్టీకే/యూరియా లేదా 2 మి.లీ నానో యూరియా, పత్తి లో దోమ నివారణ ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి లేదా థయామెథాక్సామ్ 0.25 గ్రా./లీటరు.

పొగాకు లద్దె పురుగు గుడ్డు పెట్టె దశలో ఉంది కావున తలలు తుంచాలని అందువల్ల మరిన్ని కొమ్మలు వచ్చి దిగుబడి పెరుగుతుంది అడవికి దగ్గరలో ఉన్న పొలాలలో స్టెమ్ వీవిల్ వచ్చే అవకాశం ఉంది కావున వేపద్రవనం 1500 పిపిఎమ్ పిచికారీ చెయ్యాలని తెలిపారు . అక్కడక్కడా బంతిపూలు , పక్షులు వాలడానికి పంగల కర్రలు ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. పురుగుమందు, తెగులుమందు వాడే క్రమం లో షాంపూ సర్ఫ్ , నువ్వుల నూనె కలిపి వాడాలని సూచించారు.రైతులు సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా మునగ , ఆయిల్ పామ్ తోటలు వైపు దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని కోరారు రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి, వారి సూచనల మేరకు మాత్రమే పురుగు మందులను వాడాలని కోరారు. ప్రాథమిక దశలోనే పంటలో వచ్చే సమస్యలను గుర్తించడం ద్వారా పురుగు మందుల వాడకంపై అయ్యే ఖర్చులను తగ్గించుకోవచ్చని వారు సూచించారు. ఈ సమగ్ర సస్యరక్షణ చర్యల వల్ల పంటను రక్షించుకోవచ్చని వారు తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు అధిక వర్షాలు ఉనందున ఎటువంటి పురుగు మందుల పిచికారీ చెయ్యకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శృతి ,నాగ వైష్ణవి ,పవన్, రైతులు గాదె నర్సిరెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, బత్తుల రాంకొండారెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి , మారం శ్రీనివాసరెడ్డి, భజన పెద్ద నాగం, మేకల వెంకన్న, కంది జయరామిరెడ్డి, నిమ్మల రాములు, దుప్పటి రమణ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను భాద్యతతో సక్రమంగా నిర్వర్తించాలి
- ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా బందోబస్తుకు విచ్చేసిన అధికారులు సిబ్బందితో సమావేశం

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

బుధవారం జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు.



చంద్రుగొండ మండలంలో రేపు జరగబోయే కార్యక్రమానికి బందోబస్తు విధులు నిర్వర్తించడానికి విచ్చేసిన అధికారులు మరియు సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్ నందు సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలను చేశారు.సుమారుగా 1200 మంది పోలీసులతో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. బుధవారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూర్, జూ లూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా కొత్తగూడెం నుండి వివిం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూర్,తల్లాడ మరియు కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు.సామాన్య ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసు వారు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్ ను పాటించి,వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

- పకడ్బందీ ఏర్పాట్లు
- కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:




ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బుధవారం ముఖ్యమంత్రి బెండలపాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుందని, పెద్ద ఎత్తున పూర్తయిన ఇండ్లలో పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలంపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ గ్రామాన్ని సందర్శించడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రవాణా, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తిగా చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలలోపే అన్ని బస్సులు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి బస్సుకు ఒక ఇన్‌ఛార్జ్‌ను నియమించి లబ్ధిదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. సభలో అధిక జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశమున్నందున చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు సభకు రాకుండా చూడాలని సూచించారు. సభ ముగిసిన తరువాత బస్సుల్లో వచ్చిన లబ్ధిదారులు తిరిగి తమ గమ్యస్థానాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరుకునే వరకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా గౌరవానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పర్యటన అత్యంత పకడ్బందీగా, విజయవంతంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశాలకు అర్హుల జాబితా విడుదల

-విడుదల చేసిన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ, భద్రాచలం నందు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గిరిజన బీఈడీ కళాశాలలో 2025-2027(27వ బ్యాచ్) విద్యాసంవత్సరంనకు గాను మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితను విడుదల చేయడం జరిగిందని ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్ సమక్షంలో మెరిట్ జాబితాను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీఈడీ కళాశాలలో శిక్షణ పొందగోరే అర్హులైన ఏజెన్సీ ప్రాంత గిరిజన అభ్యర్థులనుండి దరఖాస్తులు స్వీకరించి మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగిందని,సెప్టెంబర్ 10 న సెలెక్టెడ్ లిస్టులో అభ్యర్థులకు మరియు సెప్టెంబర్ 12 న వెయిటింగ్ లిస్టులో అభ్యర్థులకు కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియ కళాశాల సిబ్బంది సహాయ సహకారలతో పూర్తి పారదర్శకంగా చేసామని అన్నారు. ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాల 1999-2000 విద్యాసంవత్సరంలో స్థాపించబడిన నాటి నుండి ఇప్పటి వరకు 26 బ్యాచ్ లు పూర్తి చేసుకోవడం జరిగిందని,ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అన్నీ మారుమూల ఏజెన్సీ ప్రాంత గిరిజన విద్యార్థులు ఉత్తమ శిక్షణ పూర్తి చేసుకొని 95 శాతం పైగా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడి గిరిజన సమాజానికి విద్యా సేవ చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణా రాష్ట్రంలోనే అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలగ ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలకు మంచి గుర్తింపు ఉందని, ఫలితాలలో నూటికి నూరుశాతం మార్కులు సాధించబడుతున్న కళాశాలగ యూనివర్సిటీ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.వీరనాయక్ (8978477345) సంప్రదించవచ్చు నని ఆయన తెలిపారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**- గోడ పత్రిక ఆవిష్కరణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు**

**ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:**

హైదరాబాద్ లోని తెలంగాణ హై కోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ హాల్ లో బుధవారం అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సమావేశం నిర్వహించనున్నారు. దానికి సంబందించిన నో ఎలక్షన్స్ నో జస్టిస్ అనే గోడ పత్రిక ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ న్యాయవాద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాను సారం మంగళవారం కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్ ఆధ్వర్యంలో ఖమ్మం కోర్ట్ ఆవరణలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మరి కొంతమంది న్యాయవాదులతో కలిసి గోడ పత్రిక ను ఆవిష్కరించారు. దీని ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, అడ్వకేట్స్ రక్షణ చట్టంకు చేయవలసిన ఆవశ్యకత, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం మరియు బార్ అసోసియేన్ల ఐక్యత అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరుతూ



బుధవారం హైకోర్టులో తలపెట్టిన సమావేశంకు ఖమ్మం న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలనీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ చంద్రశేఖర్ గుప్తా, జాయింట్ కన్వీనర్ కె .వి .వి లక్ష్మి, ఆవుల అనురాధ, న్యాయవాదులు మొజెస్ క్రిస్టఫర్, విప్లవ కుమార్, తౌఫిక్, హేమంత్, కరాటే రాము, శేఖర్ రాజు, ఎక్కిరాల రాంబాబు, మద్దెల వెంకటేశ్వర్లు, కొల్లి నాగేశ్వరరావు, అద్దంకి మధు , ప్రవీణ్ , రాము, ఎరుపుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వోడ్డు గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఘాట్‌ను పరిశీలించిన పోలీస్ కమిషనర్..

**- సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**





గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్క రించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా, నగర మేయర్ నిరజా, సంభాధ్రి ఉత్సవ కమిటీ వారితో కలసి మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా తొలగించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉధృతి దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యమ్నయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్స్, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకోవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ ఈ ఈ కృష్ణలాల్, ఏఎంసీ అనిల్,డీ ఈఈ శ్రీనివాస్ రావు, సంభాధ్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహోటి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ రామచంద్రం మృతి బాధాకరం

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన**

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ నాయకులు ,మాజీ కౌన్సిలర్ ,వంగరు. రామచంద్రం అనారోగ్య సమస్యలతో ఆకస్మికంగా మృతి చెందిన బాధాకరమని ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వడ్డె బోయిన . నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రం పార్థివ దేహాన్ని సందర్శించి మూడు రంగుల కండువా కప్పి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేసి శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాది అయిన వంగరు రామచంద్రం గారు కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ హయాం నుంచి పార్టీకి సేవలు అందిస్తూ, కౌన్సిలర్గా ఎన్నికలలో గెలుపొంది ప్రజా సమస్యల కోసం పరిష్కారం చూపే వారని చెప్పారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి నాకు తీరని లోటు అని తీవ్ర ఆవేదనను వెలిబుచ్చారు... సంతాపం తెలిపిన వారిలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి .పూర్ణ ,నాగిశెట్టి. రాధాకృష్ణ ,నగర కాంగ్రెస్ నాయకులు బండారు. శ్రీనివాస్, రాకుండే కృష్ణ, ఎలగందుల శ్రీనివాస్, పెంటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం కార్పొరేషన్‌లో మెకానిక్ షెడ్ నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

నగర అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిధిలో మెకానిక్ షెడ్ నిర్మాణ పనులకు సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నగర మేయర్ పునుకొల్లు నీరజ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ .. నగరంలో పారిశ్రామిక, సాంకేతిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెకానిక్ షెడ్ నిర్మాణం చేపడుతున్నామని, ఇది పూర్తయిన తర్వాత కార్మికులకు, టెక్నీషియన్లకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అభిషేక్ అగస్త్య కార్పొరేటర్లు



మలీదు వెంకటేశ్వర్లు, దొడ్డ నగేష్, కొప్పర ఉపేందర్,డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులు, కృష్ణా లాల్, ఏ ఈ తేజ, పాల్గొన్నారు.




# 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

**- నగర సభకు మంత్రి తుమ్మల రాక**

**- జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి**

**- టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు**

**ఖమ్మం సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**




ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కరిపిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, శ్రీధర్, సున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రాంతంలో సీపీఐ తిరుగులేని పార్టీ

### - అందరూ ఐక్యంగా కష్టపడాలి

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కేషాబీర్‌పాషా

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02 :**

పినపాక నియోజకవర్గంలో సీపీఐ తిరుగులేని పార్టీ అని ఈ ప్రాంత అభివృద్ధిలో సీపీఐ పాత్ర మరువలేనిదని ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాషా అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు కిన్నెరా కళ్యాణమండపంలో నిర్వహించిన సీపీఐ పినపాక నియోజకవర్గ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మిలిటెంట్ పోరాటాల ద్వారా ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయని, ఎందరో త్యాగాల పునాదుల మీద సీపీఐ గ్రామ, గ్రామాణ బలోపేతమైందన్నారు. జరగబోయే




స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా ఏమిటో చాటుదామన్నారు. పినపాక నియోజకవర్గం ఎన్నో త్యాగాలకు, పోరాటాలకు, ఉద్యమాలకు కేంద్ర బిందువైందని, ఈ నియోజకవర్గం కమ్యూనిస్టు పార్టీ కంచుకోట అన్నారు.



ఈ ప్రాంతంలో తిరుగులేని పార్టీగా సీపీఐ నిలిచిందన్నారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలిచి తమ సత్తా ఏమిటో చూపించాలని, పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. అందరు కష్టపడి ఐక్యంగా గెలుపేలక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, రాష్ట్రసమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం మోహన్‌రావు, మున్నా లక్ష్మీకుమారి, రేసు ఎల్లయ్య, కమటం వెంకన్న, మువ్వా వెంకటేశ్వర్‌రావు, మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, అనంతనేని సురేష్, పద్మనాభరాజు, వంగల సతీష్, వాగబోయిన రమేష్, కొమరం హనుమంతు, పేరాల శ్రీనివాస్, సబక నాగేశ్వరరావు, వై.రాంగోపాల్, సోందె కుటుంబరావు, యదారి రమేష్, వేర్పుల నరేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రైన్‌కోట్స్ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02 :**

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళవారం



డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మణుగూరు మున్సిపాలిటీ కార్మికులకు రైన్‌కోట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్, ప్రెస్‌క్లబ్ సెక్రెటరీ మార్తి శ్రీనివాసరావు, మేముసైతం మిత్రమండలి రంగా శ్రీను, సభ్యులు బేతంచర్ల వెంకటేశ్వర్లు, సేవాసంఘం ప్రెసిడెంట్ ముజ్జు, సాయి, మధు, వెంకటేష్, హరీష్, రాజు, రాజేష్, బాలు, జీవన్, రామ్మోహన్‌రావు, సంపత్ పాల్గొన్నారు.

## దీపోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02 :**

మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో విజయవిఘ్నేశ్వరస్వామి మండపంలో సోమవారం రాత్రి దీపోత్సవ



కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు దీపకాంతులను వెలిగించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి సామివారిని దర్శించుకున్నారు. అనంతరం కమిటీ నిర్వాహకులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు తిలకించారు. ఈ కార్యక్రమంలో సుధా వెంకటేశ్వర్లు, అక్కినపల్లి సత్యనారాయణ, మేదరమెట్ల యాదగిరి, నక్కా సురేష్, రాహుల్, నక్కా వాసు, ప్రసాద్, నగేష్, శ్రీను, శివ, మహేష్, యాదగిరిగౌడ్, కుంటా లక్ష్మణ్, రవి, వెంకట్, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించాలి

### - రాజుపేటను నిర్వాసిత గ్రామంగా ప్రకటించాలి

### - మాజీ ఎంపీ, సీపీఎం నేత మిడియం బాబూరావు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మణుగూరుఓసీ విస్తరణలో భూములు కోల్పోతున్న రైతుల ఎంజాయ్‌మెంట్ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని మాజీ ఎంపీ, సీపీఎం నేత మిడియం బాబూరావు అన్నారు. ఆయన స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొండాపురం నుంచి మణుగూరుఓసీ విస్తరణ వరకు అనేక అవకతవకలు జరిగాయని, రెవెన్యూ అధికారుల చేతివాటం వలన అర్హులైన భూనిర్వాసితులకు ఇప్పటివరకు ప్యాకేజీ అందనివారు ఎందరో ఉన్నారన్నారు. పాతకొండాపురం నుంచి కొత్తకొండాపురం వరకు మూడుసార్లు భూములు కోల్పోయిన గిరిజన రైతులకు ఎకరాకు రూ.50లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 1991లో పీకేఓసీ-2 విస్తరణలో భాగంగా కొండాపురం గ్రామాన్ని ఖాళీ చేయించారని, వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. మణుగూరు ఓసీ కారణంగా రాజుపేట గ్రామస్తులు దుమ్మూధూళి, బ్లాస్టింగ్‌లతో ఎంతో ఇబ్బంది పడుతున్నారని, నిత్యం ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, రాజుపేట విషయంలో సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే రాజుపేట గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా ప్రకటించి గ్రామస్తులందరికీ మెరుగైన ప్యాకేజీ అందించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ మణుగూరు ఏరియాలో పర్యావరణ పరిరక్షణపై పూర్తి బాధ్యత సింగరేణి వహించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బండారు రవికుమార్, రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, సత్రపల్లి సాంబశివరావు, దుబ్బా గోవర్ధన్, కొమరం కాంతారావు, పాయం నర్సింహారావు, నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశాల రాములు, సారిక, గౌరి రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ ఓటర్లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 02 : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలని సామాజిక కార్యకర్త కర్నె రవి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 2005లో మణుగూరు గ్రామపంచాయతీని రాష్ట్రప్రభుత్వం మున్సిపాలిటీగా మార్చిందని, ఈ నిర్ణయంపై కోర్టును ఆశ్రయించగా తుదితీర్పు వచ్చేవరకు గ్రామపంచాయతీగానే కొనసాగాలని గౌరవన్యాయస్థానం ఆదేశించినప్పటికీ మణుగూరు మున్సిపాలిటీ ప్రజలకు జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో ఓటుహక్కు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.




## రైతులకు సూచనలు ఇచ్చిన శాస్త్రవేత్తలు

**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్2**

అశ్వాపురం మండలంలో కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పర్యటించారు.ఈ పర్యటనలో వారు మండలంలోని మల్లెలమడుగు గ్రామంలోని రైతుల పంట పొలాలను పరిశీలించారు.ఇటీవల నెలకొన్న వాతావరణ పరిస్థితుల వల్ల వరి పంట కు వివిధ రకాల పోషక లోపాలు,చీడపీడలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ సమస్యలను



సకాలంలో గుర్తించి నివారించటం ద్వారా పంట నష్టాన్ని నివారించుకోవచ్చన్నారు.పొలాలలో నిలిచి వున్న వర్షపు నీటిని త్వరగా బయటకు పంపేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఎరువుల యాజమాన్యం,బ్యాక్టీరియా ఎండు తెగులు,కాండం తొలుచు పురుగు,అగ్గి తెగులు తదితర తెగుళ్ల గురించి వాటి నివారణ చర్యల గురించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.అలాగే రైతులు సాంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా మునగ,ఆయిల్ పామ్ తోటల వైపు దృష్టి సారించి అధిక లాభాలు పొందాలన్నారు.రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనల మేరకే పురుగుమందులు వాడాలని కోరారు.సహాయ వ్యవసాయ సంచాలకులు బి.తాతారావు, శాస్త్రవేత్తలు శివ హరిచంద్ర,వ్యవసాయ విస్తరణ అధికారి డి.రమాదేవి రైతులు రాగం మల్లయ్య,కమటం వీరన్న,పడిధం నారాయణ,మామిడి శ్రీను పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య

**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్2**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం బెండల పాడు గ్రామంలో ఈనెల మూడో తేదీన నిర్వహించు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య కోరారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లో భాగంగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను ప్రారంభించేందుకు వస్తున్న సీఎంకు ఘన స్వాగతం పలికి ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు గాను కార్యకర్తలు నాయకులు పార్టీ అనుబంధ సంఘాల వారు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమయపాలన పాటించి వారి వారి గ్రామాలకు కేటాయించిన వాహనాలలో సభకు బయలుదేరేలా ప్రతి కార్యకర్త చొరవ తీసుకొని సభ జయప్రదం చేసేందుకు పూనుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ సమావేశంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, మధుసూదన్ రెడ్డి, రాము ఉపేందర్ చెన్నయ్య విజయ్ పాల్గొన్నారు



# కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారాన్ని నిలిపివేయాలి..

## కెసిఆర్ పై సిబిఐ కేసు ఉపసంహరించుకోవాలి

*కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారాన్ని నిలిపివేయాలని, కెసిఆర్ పై సిబిఐ కేసు ఉపసంహరించుకోవాలి కల్లూరు మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల ప్రకారం కల్లూరు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వరప్రదాయమైన కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు, అసత్య ప్రచారాలు చేస్తూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ,



గందరగోళానికి దారితీస్తు అయోమయానికి గురి చేస్తున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని , ప్రాజెక్టు ద్వారా లక్షాధి ఎకరాలు సాగు బడిలో ఉన్నదని తెలిపారు. గోష్ కమిటీ కాలేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి పై చర్యలు తీసుకోవాలని తెలిపిందని సాకుతో నిన్న అసెంబ్లీలో సిబిఐ ఎంక్వయిరీకి తీర్మానం చేయటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు కట్ట అజయ్ బాబు, లక్కినేని రఘు, మేకల కృష్ణ, మండల పార్టీ కార్యదర్శి కొరకొప్పు. ప్రసాద్, మాజీ సొసైటీ అధ్యక్షులు నర్వనేని అంజయ్య, కాటమనేని వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, బి ఆర్ఎస్ పార్టీ మండల యువజన శాఖ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ మాజీ సర్పంచ్ లు రావి సూర్యనారాయణ, నందిగం ప్రసాద్, గంగవరపు శ్రీనివాసరావు, గొల్లమండల ప్రసాదు రావు, మోదుగు విరయ్య, సామెల్, మాజి కో ఆప్షన్ సభ్యులు షేక్. కమ్లి, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దేవరపల్లి భాస్కరరావు, పుసులూరి శ్రీనివాసరావు, షరాబు వెంకటేశ్వరావు, పురం వెంకటేశ్వరరావు, వాసిన. నారాయణరావు, అబ్బూరు శ్రీనివాసరావు, చారు గుండ్ల సందీప్, అజ్మీర జమలయ్య, కొమ్మినేని నరసింహారావు, ఖమ్మం పాటి రమేష్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏనుగుల అంజి, రాచమల్ల నాగేశ్వర రావు, పైళ్ల విశ్వనాథం, బానోత్ కృష్ణ, నేపాల్ కృష్ణ, బుర్రి లక్ష్మీ ్మనారాయణ, బోయిన బోయిన శ్రీను, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విలేకరి మృతికి సంతాపం

*కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

కల్లూరు లోని వేము మోహన్ బాబు (39) అకాల మృతికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య పలు దిన పత్రికల, ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు తహాశీల్దార్ పులి సాంబశివుడు, ఎస్ఐ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి, పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు తో పాటు ఆయా గ్రామాలలోని ప్రజలందరూ భౌతిక దేహమును సందర్శించి నివాళులర్పించారు. మండలంలో మీడియా మిత్రులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి విలేకరిగా ఉంటూ గ్రామాలలో ఉన్న సమస్యలను వెలుగుటీసి ప్రజా సమస్యల పరిష్కారంలో కలం రంగంలో అనేకమందికి సహకరించారని అనేక సేవలను చేశారని ఆయన సేవలను నల్ల బ్యాడ్జీలు ధరించి పూలమాలను వేసి జోహార్, జోహార్ అంటూ నివాళులర్పించారు. అతి తక్కువ కాలం మరియు తక్కువ వయసులో అందరి ఆదరాభిమానాలను పొందిన విలేకరి అని కొనియాడుతూ నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఓదార్పును ధైర్యాన్ని ఇచ్చారు.



# కల్లూరులో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

*కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు అంబేద్కర్ సెంటర్ దగ్గర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఘనంగా ఆయన విగ్రహానికి నివాళ్ళుల ర్పించారు. బీసీలకు తెలంగాణ ప్రభుత్వం



42!! స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ మహిళలు, స్థానిక నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఖమ్మం జిల్లా మంత్రులకి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్భా గంనీరజ ప్రభాకర్ చౌదరి, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, సత్యనారాయణరెడ్డి, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, పెద్దబోయినశ్రీనివాసరావు, కెవిఆర్ , చెన్నూరు, అర్జున్ రావు, రాజబోయిన శ్రీను, ధారా రంగా, శివ నాయక్, మోహన్, నోటి కృష్ణారెడ్డి, యనమల రుక్మిణి, లాయర్ రాము, ఉస్మాన్, ఆళ్లకుంట నరసింహారావు, నరసింహారావు, బైర్ల కాంతారావు, తురాబ్ అలీ, దామాలరాజు, అప్పిరెడ్డి, జిల్లెల్ల కృష్ణారెడ్డి, పసుపులేటి శ్రీను, ఉబ్బనశ్రీను, దయ్యాల కిషోర్, జంగా నరసింహారావు, మాధవ్, ఉబ్బన రాంబాబు, బొల్లం ఉపేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

*కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజరు గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై. యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల లేసి జోహార్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పెద్దబోయిన నరసింహారావు, వాడిశెట్టి శ్రీనివాసరావు, అబ్బూరి శ్రీధర్ రావు, రంగు లక్ష ్మణరావు, కిష్టంశెట్టి కొండలు, ఉప్పు లక్ష ్మయ్య, పురం వాసు, [illegible] వెంకటేశ్వరరావు, జక్కు కృష్ణయ్య, బోబోలు కృష్ణయ్య, బందెల రాధాకృష్ణమూర్తి, పెద్ద బోయిన ఎంకి, ( చలపతిరావు) దుగ్గిదేవర కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# పుల్లయ్య బంజర్ లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

*కల్లూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*

జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు.



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని బ్లడ్ డొనేషన్ క్యాంపు, జనసేన పార్టీ క్రియశీలక సభ్యత్వం, కార్యక్రమాలకు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కళ్యాణ్ కిషోర్ శ్రీకారం చుట్టారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి అభిమానులకు వృద్ధులకు వికలాంగులకు కేకు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి లక్ష ్మణరావు, కిరణ్, వంశి, ఫణి కుమార్, శ్రీహరి, సుబ్బారావు, కృష్ణమాచారి, సాయి పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ చారిత్రక ఘట్టం.

## పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మద్దతు ప్రకటించిన మాలమహానాడు

*బోనకల్, ప్రభాతవార్త:*

బీసీ రిజర్వేషన్ అమలు ఘనత చారిత్రక ఘట్టమని, ఇది కాంగ్రెస్ పార్టీ ఘనతని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు. బీసీ సెల్ మండల అధ్యక్షులు కందుల పాపారావు. ఎర్రంశెట్టి సుబ్బారావు. పిల్లలమర్రి నాగేశ్వరరావు. మహిళా అధ్యక్షురాలు ప్రమీల అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నేతలు బీసీల పట్ల చవితి తల్లి ప్రేమ చూపితే కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీల మనోభావాలను గుర్తించిందన్నారు. రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చి మాట నిలబెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గాంధీ పదం కన్వీనర్ పాసంగుల కోటేశ్వరరావు బండి వెంకటేశ్వర్లు, బీపీ నాయక్ బోయినపల్లి వెంకటేశ్వర్లు తమ్మర బ్రహ్మయ్య షేక్ షాంద్ పాషా. మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు. కోటేశ్వరరావు. సైదా నాయక్ సాధన కొండలు. మరీదు శ్రీను. పల్లిపాడు తిరుపతిరావు. తోట చలపతి తదితరులు పాల్గొన్నారు.



## పేటలో బిఆర్ఎస్ నాయకుల నిరసన

### కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదు: మెచ్చా



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*

మాజీ సిఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరపాలన్ననిర్ణయాన్ని ఖండిస్తూ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లివిగ్రహానికి, అంబేద్కర్ విగ్రహాలకు పూల దండలు వేసి నివాళులర్పించిప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెచ్చామాట్లాడుతూ కొట్లాడి తెలంగాణ



రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు తెలంగాణప్రజలను కడుపున పెట్టుకొని పరిపాలన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్నినెంబర్ వన్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారని అన్నారు. మాయ మాటలతోఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చెయ్యలేక పరిపాలనచేతకాక ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో ప్రజలను డైవర్ట్ చేయడంకోసంఅపరభగీరథుడు కెసిఆర్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, రాష్ట్రాన్నిఅల్లకల్లోలం చేయడమే పనిగా కాంగ్రెస్ నాయకులు పెట్టుకున్నారనిఆరోపించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైనపనులు పూర్తి చెయ్యడం చేత కాదు కానీ పనులు చేసిన నాయకుడిపై లేనిపోనిఆరోపణలు చేయడం ఒక్కటే వచ్చని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్ళవి అన్నిడ్రామాలేనని, బిఆర్ఎస్ పార్టీకి కొట్లాట కొత్తేమీ కాదని కెసిఆర్‌జోలికొస్తే సహించేది లేదంటూ కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్ర్ రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు, సున్నంనాగమణి, వగ్గెల పూజ, భూక్యా ప్రసాద్, యుఎస్ ప్రకాష్ రావు, వెంకన్నబాబు, దొడ్డ రమేష్, జూపల్లి రమణ రావు, అంకత ఉమా మహేశ్వరరావు, దారాయుగంధర్, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, సంక ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, అబ్దుల్ జిన్నా పాల్గొన్నారు.

## వల్లభి గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అదృశ్యం

*.! తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 02(ప్రభాత వార్త)*

మండలంలోని వల్లభి గ్రామానికి చెందిన గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలిక మరమ్మతుల పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సమీపంలో సరైన భవనం అందుబాటులో లేకపోవడంతో తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సమీకృత గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహానికి విద్యార్థులను తరలించారు... ప్రధానోపాధ్యాయులు కం ఇంచార్జీ వార్డెన్ గా వ్యవహరిస్తున్న వ్యక్తి ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతూండడంతో ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైన విషయం కూడా అతనికి తెలియకపోవడం శోచనీయం. పాఠశాలలో రోజూ తన కళ్ల ముందు కనబడే విద్యార్థిని కనిపించకుండా పోయిన విషయాన్ని పట్టించుకోకుండా, బాలిక తల్లితండ్రులకు కూడా సమాచారం ఇవ్వకుండా గోప్యంగా వ్యవహరించడం విధుల్లో నిరక్ష ్య వైఖరిని తెలియజేస్తుంది. ఇదిలా ఉండగా ప్రధనోపాధ్యాయులు కం వార్డెన్ గా వ్యవహరిస్తున్న వ్యక్తి ఏరోజు కూడా విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన పోషకాహార భోజనం కూడా సమయం ప్రకారం వడ్డించడం లేదని, గుడ్డు కూడా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్రతిమ అనే విద్యార్థిని మృతికి ఉపాధ్యాయుల నిరక్ష ్య వైఖరి కారణమని తల్లితండ్రులు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మరువక ముందే అదే గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలిక అదృశ్యమైన విషయాన్ని బయటకి పొక్కకుండా వ్యవహరించడం విధి నిర్వహణలో వారి ఉదాసీన వైఖరిని తెలియజేస్తుంది. విద్యార్థినిల భవిష్యత్ దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపిస్తే తప్పా గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న గుట్టు రట్టయ్యే అవకాశం లేకపోలేదు.

## ప్రతీ విద్యార్థి యు్యడెస్‌లో ఉండాలి: ఎంఇఓ ప్రసాదరావు



*అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*

పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థి యు్యడెస్ లో ఉండే విధంగా చూడాలని మండలవిద్యాధికారి పి ప్రసాదరావు అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలోప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూహాజరు పట్టికలో ఉన్న ప్రతీ విద్యార్థి యు్యడెస్‌లో ఉండాలని విద్యార్థివివరాలను మార్పు చేయాల్సి వస్తే ఎస్ఒ 2 ఫారం నింపి యంఐయస్‌కోఆర్డినేటర్ కు ఇస్తే జిల్లావారికి పంపి మార్పులు చేయిస్తారని అన్నారు. విద్యార్థి తరగతులు మార్పు చేసే అవకాశం లేదని విద్యార్థిని ఒక తరగతినుండి వేరే తరగతికి మార్పు చేయరాదని యు్యడెస్ విషయంలో తగు జాగ్రత్తలువహించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, యంఐయస్ కో ఆర్డినేటర్ రమేష్ పాల్గొన్నారు.

## కంటి వైద్యశిబిరం

*దమ్మపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*



స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వ హించారు. స్తానిక జీడిగింజల గిడ్డంగి వద్ద వైరా కంటి వైద్యశాలసహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని నియో జకవర్గ బిఆర్ఎస్ పార్టీఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 75 మందికి కంటి పరీక్షలునిర్వహించగా వారిలో 25 మందికి కంటి ఆపరేషన్‌లు చేయాల్సి ఉందని వారినిఆపరేషన్‌ల నిమిత్తం వైరా పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోలయన్స్‌క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, సెక్రటరీ రాచూరివేణుగోపాలరావు, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ దారా యుగంధర్, సభ్యులు పసుమర్తి రామభద్రం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ తొలగించాలని సిఎంకు వినతి

*దమ్మపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:*



లంబాడీలను ఎస్టి రిజర్వేషన్ నుండి తొలగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి వినత పత్రం అందించిన ఎస్టి మంత్రులు, ఎమ్మెల్యేల కుఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర ఒకప్రకటనలో సంక్షేమ పరిషత్ తరపున అభినందనలు తెలిపారు. లంబాడి, సుగాలి, బంజారా కులాలను ఎస్టి రిజర్వేషన్ జాబితానుండి తొలగించాలని ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖ్కలెంది, దీనిపైకేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ కాగా లంబాడీలనుఎస్టి రిజర్వేషన్ నుండి తొలగించాలని పిటిషన్ వేసిన సంగతి సుప్రీంకోర్టులో నమోదు అయింది. అయితే నిజమైన ఆదివాసీల హక్కులకు నష్టంజరుగుతుందని వాదిస్తూ ఈ పిటీషన్ పెట్టారు. కేంద్రం, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలకు నోటీసులు జారీ అయ్యాయి. సెప్టెంబర్ 9న తదుపరి విచారణజరుగుతుందని అన్నారు. తప్పకుండా ఎస్టిలకు న్యాయం జరుగుతుందని అప్పటి వరకుమా ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసినాయకులు తెల్లం రామారావు దొర, గడ్డం వెంకటేష్, కుంజా చినబాబు, కొర్సా రాజు పాల్గొన్నారు.




## జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :*

వైయస్ రాజశేఖర్ రెడ్డి మహానేత అని ఆయన ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని గండగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, పథకాలు ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన తాటి



*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని గురుకుల సంక్షేమ పాఠశాలలో ఎంఈఓ కె .లక్షీ ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు చదువులతో పాటు, ఆటల్లోనూ రాణించాలన్నారు. మండల స్థాయి పోటీల్లో గెలిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలలో గెలుపోవటములు సహజమని సమానంగా తీసుకొని నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాత వార్త :*



జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను దమ్మపేట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేసి పట్టు సాధిస్తామన్నారు. నల్లగట్ల సత్యంబాబు, రంజిత్, నాగు అభిమానులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశాలకు పని భారం తగ్గించి పని భద్రత కల్పించాలి



**కారేపల్లి; సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆశా వర్కర్లు పై పని భారం తగ్గించి పని భద్రత కల్పించాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కె నరేంద్ర డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల మహాసభ యూనియన్ అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షతన మంగళవారం కారేపల్లిలో జరిగగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామస్థాయిలో పేదల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న ఆశా వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కనీస వేతనం అమలు చేయడం లేదని, ఆశాలను కనీసం కార్మికులుగా గుర్తించకుండా ఇన్సూరెన్స్, పిఎఫ్,ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలు కల్పించకుండా పనిచేయించడం శ్రమను దోచుకోవటమేనని విమర్శించారు. మహిళలతో పనిచేయిస్తూ కనీసం పండగలు,ఆదివారాలు, గర్భస్థ సమయంలో సెలవులు వేతనాలు ఇచ్చే స్థితి కూడా లేకపోవడం అనాగరికమని కె నరేంద్ర అన్నారు. 18 వేల ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని అనేక రకాలుగా దశల వారి ఆందోళనలు, పోరాటాలు,సమ్మెలు నిర్వహించినప్పటికీ గత, ప్రస్తుతము అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మెల సమయంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, ఒప్పందాలను అమలు జరపకపోవడం కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమని విమర్శించారు. ఆశా వర్కర్ల డిమాండ్ల సాధనకై ఐక్యత తో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్లబోయిన రాధ, జంగా కళ్యాణి, సరస్వతి, ఈసాల ఈశ్వరి, అచ్చమ్మ, సుజాత, పద్మ, బుజ్జమ్మ, స్వాతి, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల నూతన కమిటీ ఎన్నిఆశ వర్కర్స్ యూనియన్ మహాసభలో యూనియన్ సింగరేణి మండలం నూతన అధ్యక్షురాలిగా వాంకుడోత్ కమల, కార్యదర్శిగా ఎన్ పద్మ ఉపాధ్యక్షురాలుగా జంగా కళ్యాణి,స్వాతి, సహాయ కార్యదర్శులుగా ఈసాల ఈశ్వరి, పి సుజాత, కోశాధికారిగా మేదరి కుమారి, మరో 10 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

**.వైరా సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

వైరా పట్టణ పరిధిలో స్థానిక బస్టాండ్ సెంటర్లో అభిమానులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలుగు ప్రజల అభిమాన నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇవాళ తన 54వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు.వైరా పట్టణ పరిధిలో స్థానిక బస్టాండ్ లో అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి





బస్టాండ్ లో ఉన్న 150 మంది వృద్ధులకు అరటి పండ్లను అందించారు. పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకొని అభిమానులు వృద్ధాశ్రయాల్లో అన్నదానం మరియు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ముందుకు వెళుతూ సేవా కార్యక్రమంలో ముందు ఉంటామని అభిమానులు తెలియజేశారు.

## ప్రజా నేత డాక్టర్ వైయస్సార్ సేవలు ఎన్నటికీ మరువలేం

**కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాత వార్త:**

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రజా హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ,వర్ధంతిని కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలమును స్వర్ణ యుగము లాగా పరిపాలించారని ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ,108 పథకం వలన ఎంతోమంది జీవితాలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం వలన కొన్ని లక్షల మంది పేద విద్యార్థులు ఇప్పటివరకు



ఇంజనీర్ లు,డాక్టర్లు కాగలిగారని నాడు కిలో బియ్యం రూపాయి పథకం ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ఆ పథకాలు దేశవ్యా ప్తంగా అమలవుతున్నాయని మల్లి బాబు యాదవ్ తెలిపారు.సెప్టెంబర్ 2, 2009 ప్రజా కార్యక్రమాల కొరకు రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరినప్పుడు జరిగిన దుర్ఘటనలో మరణించిన వృద్ధు ఈ దేశంలో ఎవరికీ లేని విధంగా కొన్ని లక్షల మంది అన్నం తినకుండా బాధతో తమ దగ్గర కుటుంబ సభ్యులు చనిపోతే ఎలా వేదనపడ్డారో, అలా బాధపడ్డారని,కొన్ని లక్షల కుటుంబాలలో ఈనాటికి ఆ మహానుభావుని చిత్రపటాల ను పెట్టుకొని ఉన్నవాళ్లు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిరంతరం పేదల కోసం పాటుపడిన ఆ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని రాజకీయ నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి ప్రయత్నం చేయాలని,వారి ఆశయాలను సాధించుకోవడా నికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్,భూక్య నాగేంద్రబాబు,శీలం పుల్లయ్య,దొడ్డ శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కోటయ్య, కాంపాటి రామ్మూర్తి,సురభి మంగయ్య,నాగండ్ల జగ్గయ్య, జొన్నలగడ్డ వెంకటాచా రి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న బచ్చోడు తండా

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 02 (ప్రభాత వార్త)**

మండలంలోని బచ్చోడు తండా గ్రామపంచాయతీ పరిస్థితి రోజురోజుకీ దారుణంగా మారుతోంది. పంచాయతీ కార్యదర్శి తన విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యదర్శి పంచాయతీకి ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో ఎవరికి తెలియదు. తన ఇష్టం వచ్చినప్పుడు హాజరవడం, తన ఇష్టం వచ్చినప్పుడు వెళ్లిపోవడం వలన ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడం వ!!!ల్లప్రజారోగ్యం ప్రమాదంలో పడనుంది. సమయపాలన పాటించకపోవడం, ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో పంచాయతీలో పారిశుధ్యం పూర్తిగా కుంగిపోయింది. చెత్తాచెదారం పేరుకుపోవడంతో గ్రామాల రూపురేఖలే మారాయని ప్రజలు తెలుసుకున్నారు. కనీసం గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడకుండా బ్లీచింగ్,దోమల నివారణకు ఫాగింగ్ చేయకుండా, నీటి నిల్వలను తొలగించడం, చెత్తను సక్రమంగా కూడా తొలగించడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నిరంతర అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదని తాగునీటి ట్యాంక్ ను కూడా శుద్ధి చేయడం లేదని తద్వారా ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనుల కోసం కార్యాలయానికి వెళ్లినప్పుడు కార్యదర్శి కనిపించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, విధుల పట్ల నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తూ, తన అనాసక్తి ధోరణితో గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని వారు ఆరోపిస్తున్నారు.మంగళవారం ఉదయం సుమారు



11:30 గంటలకు కార్యదర్శి వచ్చి, కొన్ని నిమిషాల్లోనే ఇంటి బాట పట్టాడని గ్రామస్థులు తెలిపారు. ఇలాగే ప్రతిరోజూ వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల నిర్వహణలో ప్రత్యేకాధికారుల నిర్లక్ష్యం, కార్యదర్శి వైఖరితో కలిసి గ్రామాల అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన చెందుతున్నారు.గ్రామ పంచాయతీల కార్యకలాపాలను ఉన్నతాధికారులు పర్యవేక్షి ంచక పోవడం వల్ల కార్యదర్శి మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ పరిస్థితిని గమనించి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తక్షణమే నిర్లక్ష్య కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బచ్చోడు తండా గ్రామవాసులు




## కారేపల్లి లో ఘనంగా వైయస్ వర్ధంతి



**కారేపల్లి,సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**

కారేపల్లి మండల కేంద్రంలో మంగళవారం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్ లోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని,పేదవాడి ముఖంపై చిరునవ్వులు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు వైయస్ అని కొనియాడారు.ప్రజల గుండెల్లో చెరిగిపోని శాశ్వత సంతకం వై ఎస్ అని,ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మందికి ఉచితంగా వైద్యం అందించిన మహానుభావుడు అని కీర్తించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,అడ్డగోడ ఐలయ్య,సురేందర్ మనియార్,కడియాల సుధాకర్,మేదరిబోని ధారావత్ వినోద్ నాయక్,గుగులోత్ భీముడు,మల్లెల నాగేశ్వరరావు కురసం సత్యనారాయణ మంగ్య నాయక్, షర్షు వీరభద్రం ఎండి.యాకూబ్ అలీ,ఎండి హనీఫ్, మజీద్ పాషా,గమిడి నరసింహారావుతదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట రైతులు ఏ ఈ ఓల వద్ద పేరు నమోదు చేసుకోవాలి

**కారేపల్లి సెప్టెంబర్ 2ప్రభాతవార్త**

అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతులు తమ సంబంధిత ఏ ఈ ఓల దృష్టికి తీసుకువెళ్లి పంట నష్టం నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ తెలియజేశారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలకు ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పంట నష్టం జరిగి ఉన్నట్లయితే ఆయా క్లస్టర్ల పరిధిలో సంబంధిత ఏఈఓ ల వద్ద రైతులు తమకు జరిగిన పంట నష్ట వివరాలను తెలియజేయాల్సి ఉంటుందన్నారు. సింగరేణి పేరుపల్లి రెవెన్యూ పరిధిలోగల రైతులు సింగరేణి క్లస్టర్ ఏ ఈ ఓ మున్ని గేట్ కారేపల్లి, మాదారం కమలాపురం రెవెన్యూ పరిధి రైతులు గేట్ కారేపల్లి క్లస్టర్ ఏఈఓ చంద్రకళ ను సంప్రదించాలన్నారు. మాణిక్యారం, రేలకాయలపల్లి బాజుమల్లాయిగూడెం రెవెన్యూ పరిధి రైతులు మాణిక్యారాం క్లస్టర్ నరేష్ విశ్వనాథపల్లి మరియు కోమట్ల గూడెం రెవెన్యూ పరిధిలోగల రైతులు కోమట్ల గూడెం క్లస్టర్ ఏఈఓ మహేష్ ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో గల రైతులు ఉసిరికాయలపల్లి క్లస్టర్ ఏఈఓ ప్రమీల నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేస్తారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా గ్రామాలకు కేటాయించిన వ్యవసాయ సిబ్బంది కి సహకరించాల్సి ఉందిగా కోరారు.

## ఇందిరమ్మ లబ్దిదారులకు ఉచిత ఇసుక పంపిణీ

**కామేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ముచ్చర్ల వ్యవసాయ మార్కెట్ గోడౌన్ వద్ద ఇసుక ను అందుబాటులో ఉంచడం జరిగిందని తాసిల్దార్ సి హెచ్ సుధాకర్ మంగళవా రం తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లబ్ధిదారుల కొరకు ఇసుక ను నిల్వ ఉంచినట్లు తెలిపారు.లబ్ధిదారులు తా హసిల్దార్ కార్యాలయంలో కూపన్లు తీసు కోవాలని కోరారు.ఇసుకను పొంది నకా లంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆయన కోరారు.

## రామనగరం గ్రామ సమస్యల పరిష్కారం..

### .సిపిఐ నాయకుల ఆందోళన ఫలితం..

*.సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవా*

సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ లేక,వీధిలైట్లు లేక, తదితర పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గత నాలుగు రోజుల క్రితం సిపిఐ నాయకుల బృందం దండు ఆదినారాయణ ఆధ్వర్యంలోగ్రామంలో తిరిగి సమస్యలు సేకరించి అధికారులు, పత్రికలు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు సూచనలు మేరకు గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీ ఓ, టి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఎంపీ ఓ స్పెషలాఫీసర్ టి కృష్ణ రామానగరం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామని ముఖ్యంగా వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలు ఇతర ముఖ్యమైన సమస్యలన్నీ మూడు నాలుగు రోజుల్లోనే పరిష్కారం చేస్తామని గ్రామ స్పెషలాఫీసర్ సభకు వివరించారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన ఫలితంగా సత్తుపల్లి ఎండిఓ దృష్టికి సమస్యలు తీసుకుపోవడంతో స్పందించిన ఎండిఓ సిహెచ్ నాగేశ్వరావు గ్రామసభ గ్రామసభ నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడంతో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం పి ఓ కృష్ణ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆ గ్రామంలో ఉన్న సమస్యలను ఎంపీ ఓ దృష్టికి తీసుకెళ్లడంతో రెండు మూడు రోజుల్లో సమస్యల పరిష్కారం చేస్తామని ముఖ్యంగా వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని నీళ్లు ఎక్కడికి అక్కడ నిలవండి దోమలు స్వైరహారం చేస్తున్నాయని విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని అధికారిదృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ లలో దోమల మందు పిచికారి చేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మెయిన్ రోడ్ లో డ్రైనేజీ పూడిపోవడం వల్ల ఇబ్బందులు అవుతున్నాయని వీటిని జెసిపి లేదా ట్రాక్టర్ ద్వారా సరి చేయించాలని తదితర డిమాండ్స్ సిపిఐ నాయకులు ఎంపీ ఓ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే వీధిలైట్లు వేయిస్తామని మిగతా సమస్యలు మూడు నాలుగు రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ తో పాటు గ్రామ కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సిపిఐ నాయకులు పాలకుర్తి వీరయ్య ఎర్ర జల రాజశేఖర్ సిరిసాన్ లక్ష్మీ మకాంత పిల్లి రమణ కొండ జయరాజు మోటపోతుల నాగేశ్వరావు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే.....

*సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

భారత ఉపరాష్ట్రపతి ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమారులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్ లో బస్ చేసిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని, పక్కనే ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఎమ్మెల్యే దంపతులు సోమవారం కలుసుకొని ఈ నెలలో జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని వారు మనస్ఫూర్తిగా కోరారు.మంత్రి కొండాను కలిసిన ఎమ్మెల్యే దంపతులు... రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేకును హైదరాబాదులోని తన ఛాంబర్ లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమారులు సోమవారం కలుసుకొని నియోజకవర్గంలోని పలు సమస్యలను లిఖిత పూర్వకంగా వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గం లో పలు మండలాలను ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కావాల్సి న నిధులు మంజూరు చేయాలని వారు మంత్రికి వివరించారు. మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు.



## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు.....

*సత్తుపల్లి సెప్టెంబర్2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రజలకు ప్రాణాధారమైన కాలేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలుమోపటాన్ని నిరసిస్తూ సత్తుపల్లి లోని భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. పీసీ గోష్ నివేదికను తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం నివేదికను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపుమేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరావు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవన్ ఆధ్వర్యంలో విగ్రహం వద్ద బైటా ఇంచి నిరసన తెలిపారు. సీఎం డౌన్ డౌన్, కాంగ్రెస్ హటావో, తెలంగాణ బచావో, అంటూ బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎస్ హరికృష్ణ రెడ్డి, మల్లూరి అంకంరాజు, షేక్ చాంద్ బాషా, అద్దంకి అనిల్, రఘు, ఆ పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.



## సత్తుపల్లిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు....

*సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాత వార్త*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు సత్తుపల్లిలో పిసిసి ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరై వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాదు, టైలర్ చారి, తదితరులు హాజరై విగ్రహానికి పూలమాలలు






## వెంకటేశ్వర స్వామి ఆలయానికి25 వేలు విరాళం ఇచ్చిన మాధవరెడ్డి....

*సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి 7వ వీధిలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన గుడిపాడు రోడ్లో నివాసం ఉంటున్న పులగం మాధవరెడ్డి విజయలక్ష్మి మ లు, అల్లుడు గడ్డం కిషోర్ రెడ్డి సౌజన్య దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ25116 రూపాయలు వాగ్దానం చేయగా అందులో రూ11,116 లు ఆలయ నిర్వాహకులు ద్రోణం రాజు మల్లికార్జున చర్మకు మంగళవారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించి ముందుకు వచ్చి నగదు విరాళం అందజేసిన పై దాతులకు ఆలయ నిర్వాహకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ శేష వస్త్రాలతో సన్మానం చేసి వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని ఆశీర్వదించారు.



## ఘోష్ కమిటీ నివేదికకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నిరసిన.

*పినపాక,ప్రభాతవార్త,సెప్టెంబర్ 2.*

కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే బిఆర్ఎస్ పార్టీపై నాయకులపే అసత్య ఆరోపణలు చేస్తూ, తప్పుడు ప్రచారం చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిటీ నివేదికను నిరసిస్తూ మండల వ్యాప్తంగా గులాబీ నాయకులు,కార్యకర్తలు ధర్నాలు



చేపడుతూ నల్ల జెండాలు, కండువాలతో ఆందోళనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రవి శేఖర్ వర్మ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పటేల్ భద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసు బాబు, సత్యనారాయణ,దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, కొండేరు రాము పటేల్ కామేశ్వరరావు మాజీ ఎంపీటీసీ ఖాయం శేఖర్, ఆ పార్టీ మాజి ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి కి ఘన నివాళి.

**బోనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు. స్థానిక వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ**

*బోనకల్, ప్రభాతవార్త:*

బోనకల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆ మహానీయుని ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాస్ రావు,మాజీ సర్పంచ్ సైదా నాయక్,గాంధీపథం మండల కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, తిరుపతిరావు, వివిధ హోదాల్లో ఉన్న



# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో చేస్తున్న కుట్ర పూరిత వైఖరిని నిరసిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారం నేలకొండపల్లి నందు పెద్ద ఎత్తున ర్యాలీ, ధర్నా ఆందోళన నిర్వహించారు. బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి,నల్ల జెండాలు, గులాబీ జెండాలు చేతపట్టి గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నందు ఖమ్మం కోదాడ రహదారిపై వారు బైఠాయించి నినాదాలు చేస్తూ ధర్నా ఆందోళన నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, వద్దురా బాబు కాంగ్రెస్ పాలన, బిఆర్ఎస్ జిందాబాద్ , కేసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వారు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూకాళేశ్వరం ప్రాజెక్టు పై వేసిఘోష్ కమిషన్ పేరుతో ఉద్యమ నేత కేసిఆర్ ను అప్రతిష్ట పాలు చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తే తెలంగాణలో మరో ఉద్యమం తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని రైతులు కేసిఆర్ పాలనే బాగుందనే విషయాన్ని మాట్లాడుతుంటే జీర్ణించుకోలేని రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు కాళ్లేశ్వరం ప్రాజెక్టు పేరుతో సిబిఐ కి విచారణ కోసం అప్పగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి మాజీ



చైర్మన్ నెల్లూరు లీలా ప్రసాద్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శీను, మండల బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ వాజిద్, గొలుసు రవి, షేక్.హుస్సేన్, అనగాని నరసింహారావు, కమదన ప్రవీణ్ , కొండా కనక ప్రసాద్, శీలం వెంకటలక్ష్మి, కుండా శ్రీనివాసరావు, పగిడికత్తుల రాంబాబు, రేపాల సూరయ్య, దాసరి ఉదయ్, లింగం యలమంద, బానోతు శంకర్, సాయిని సత్యనారాయణ, గద్దం లక్ష్మయ్య, చాగంటి మధు, కోదాటి శ్రీనివాసరావు, మాదాసు ఆదాం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోడేపొంగు ప్రశాంత్, యూత్ నాయకులు ముక్తవరపు కిషోర్ పగిడికత్తుల శ్రీకాంత్ , విజయ్ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

నేలకొండపల్లి,సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ను మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించారు. హాస్పటల్లో అందుతున్న వైద్యపరమైన సేవలు గురించి వారు రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి



అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గత 15 రోజులుగా మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతం లోని ప్రజలకు డెంగ్యూ, మలేరియా, విష జ్వరలతో బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్ లో రోజు, రోజుకు ఓపి పెరుగుతుందన్నారు. ఒక్క రోజులో 300 ఓపి ఉంటే అందులో దాదాపు 100 మంది వైరల్ జ్వరాలతో వస్తున్నారని చెప్పారు. వారికీ మెరుగైన వైద్య సేవలతో పాటు మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం పై దృష్టి సారించి ప్రజలను రోగాల బారి నుంచి కాపాడలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొండ హర్షవర్ధన్, మహిళా మోర్చా మండల అధ్యక్షులు కందరబోయిన వెంకటరమణ, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజెపి నాయకులు గోపి, నాగసాయి, సూరిబాబు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఐం పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. మంగళవారం కోర్లగూడెం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి సిపిఐం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వర్షాలకు రోడ్ల వెంట నీళ్లు నిలిచిపోయి, సైడ్ డ్రైన్లలో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. తద్వారా ప్రజలు వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారినపడి అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్ల వెంట శానిటేషన్ పనులు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, వర్షపు నీరు, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. గత అనేక నెలలుగా ఉపాధి హామీ కూలీలకు బిల్లులు



చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని, యుద్ధ ప్రాతిపదికన సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐం పార్టీ మండల నాయకులు దేగల వెంకటేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, గాదె వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్ రావు, దేగల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న అన్న దానం మిన్న : రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్..

## తల్లంపాడు వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదానం

ఏదులాపురం మున్సిపాలిటీ, (ప్రభాతవార్త) : అన్ని దానాల కన్న అన్న దానం మిన్న అని ఖమ్మం రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో రైస్ మిల్లు సెంటర్లో గత 15 సంవత్సరాల నుంచి యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అదే గ్రామానికి చెందిన నంద్యాల కుటుంబ సభ్యులు మంగళ వారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రూరల్ తహశీల్దార్, ఆర్ ఐ ప్రసాద్ ప్రారంభించారు. గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాల ధారణ చేసిన



స్వాములు గణేష్ మండప వద్ద పూజలు నిర్వహిం చారు. 15 సంవత్సరాలుగా కార్యక్రమాలను నిర్వాహకులు నిర్విరామంగా నిర్వహిస్తు న్నారు. మహన్నదానం కార్యక్రమంలో భారీగా తరలివచ్చి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల భద్రయ్య, సుగుణమ్మ, గ్రామస్తులు అంబేద్కర్, సోమనబోయిన సత్యనారా యణ, లింగయ్య, తోట శ్రీనివాస్, కందుల విజయ్, సీతయ్య, శ్రీలాల్, ఉపేందర్, చందు, తిరుపయ్య, సురేష్, నంద కిషోర్, సాయి, వీరయ్య, జయంత్, సాత్విక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




# రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మూటాపురం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, లిఫ్ట్ చైర్మన్ చావా కృష్ణమూర్తి, మండల కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు ఘనంగా కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకర్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మూటాపురం గ్రామం నందు స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్య లక్ష్మణ్, బెల్లం కృష్ణమూర్తి, భాగం ప్రభాకరరావు, భాగం హనుమంతరావు, భూక్య నెహ్రూ, భూక్య హనుమంతు, భూక్య మంగత, భూక్య వీరు, మాలోత్ రంగా, సిపిఎం నాయకులు ఇంటూరి అశోక్, భూక్య జ్యోతి, టిడిపి నాయకులు భాగం మురళి తదితరులు పాల్గొన్నారు. అలాగే, కోర్లగూడెం గ్రామం నందు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోర్లగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

నేలకొండపల్లి సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): విద్యార్థుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజులను రీయంబర్స్మెంట్స్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం ర్యాలీ, ధర్నా ఆందోళన నిర్వహించారు. విద్యాశాఖకు మంత్రి ని కేటాయించాలని, పెండింగ్ లోని కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్, ఎస్ఎఫ్ఐ మండల నాయకుల తెల్లగొర్ల ప్రవీణ్ ,జంప ఆంజనేయులు, రాజు , నవీన్, నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాలలో గెలిపించాలి

(నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయంను అందించారు. మంగళవారం మొత్తం 51 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున నగదును అందించారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి పార్టీ కార్యకర్తలు ప్రతీ ఇంటింటికి వెళ్ళి వివరించాలని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, బోదులబండ పిఏసిఎస్ అధ్యక్షులు అనంత కాశయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పెంటమళ్ల పుల్లమ్మ, కొమ్మినేని పుష్పావతి, కొచ్చేర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని విజయ్ బాబు, కె.హనుమంతరావు, గడిపల్లి రామారావు, అనంతు నాగేందర్, శ్రీనివాసరెడ్డి, ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

### రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్

### అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి



ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ పేర్కొన్నారు. నేడు సీఎం పర్యటనలో భాగంగా విపి గౌతమ్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలో ఫైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఆరెంపుల గ్రామంలో మంగళవారం పర్యటించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్‌ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, ఆరెంపుల మాజీ సర్పంచ్ బండి జగదీష్ ఉన్నారు.



# గిరిజనులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి**

**-ఆది కర్మయోగి అభియాన్ అమలుకు ప్రత్యేక శిక్షణ**

**-కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : ఏజెన్సీ మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు ఆది కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా సేవ, సంకల్ప, సమర్పణ అనే నినాదంతో వివిధ శాఖల అధికారులు గిరిజనులను చైతన్య పరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,ఇతర శాఖల అధికారులు మరియు మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం అవ్వడానికి మండల్ లెవెల్ శిక్షకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల్ లెవెల్ శిక్షకులకు పలు సూచనలు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, వారి జీవన శైలి, పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయని, ఆ గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామంలోనీ గిరిజన యువకులు మరియు మహిళల సహాయంతో గ్రామములో ఇంటింటికి, పొలాల గట్ల వెంబట తిరిగి సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లఫ్లీ వుడ్, ఫారెస్ట్ మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్వాడి, పాఠశాల భవనాలు, జీవిత బీమా, ఆది సురక్ష బీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి కావలసిన వారికి అక్కడే దరఖాస్తులు రాయించుకొని పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్స్ చెప్పింది ప్రతి అంశం మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ శిక్షకులు శ్రద్ధగా విని గ్రామములో తప్పనిసరిగా అమలు చేయాలని, గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం ఫోటో కవరేజ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఆది కర్మయోగి అభియాన్ పథకం మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న 19 మండలాలలోని 130 గ్రామాలలో పగడ్బందీగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలతో పాటు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద గ్రామాలలో బ్లాక్ లెవెల్ అధికారులు చేపట్టవలసిన కార్యాచరణ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిడబ్ల్యూఓ స్వర్ణలత లేనినా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు,జిల్లా మాస్టర్ శిక్షకులు మధువన్, మాధవరావు, జస్వంత్ ప్రసాద్, సంతోష రూపా, సలీం పాల్గొన్నారు.



# భార్యను కడతేర్చిన భర్త

**కసాయిగా మారిన కట్టుకున్న మనిషి**

**నిందితున్ని రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**వివరాలు వెల్లడించిన సీఐ సతీష్**



బూర్గంపహాడ్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: కట్టుకున్న భర్త కసాయగా మారి భార్యను హత్య చేసిన సం ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సం చనలంగా మారింది. అప్పులు చేసి ఇంట్లోనే ఉంటున్న భర్తను అడిగిన పాపానికి భార్యని కడతేరించాడు ఒకసారి భర్త ఈ సంఘటన బూర్గం పహాడ్ మండల కేంద్రంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పాల్వంచ సిఐ కే సతీష్ మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో భార్యను హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి వివరాలను వెల్ల డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమరాత్రి అర్ధరాత్రి 12గంటల బూర్గంపహాడ్ గ్రామంలోని షేక్ షంషేర్ పాషా అనే వ్యక్తి గత కొంత కాలం నుండి అప్పులు చేసి గత నెల రో జు నుండి ఏ పని చేయకుండా ఇంటి దగ్గరే ఉం టూ వృధా ఖర్చు చేస్తుండని, ఇలా ఎందుకు చేస్తున్నావ్ అని తన భార్య షేక్ మహిముదా (32) అడిగినందుకు కోపంతో ఆమె గొంతు నులి మి హత్యచేయడం జరిగిందన్నారు. ఈ సం ఘటనపై మృతురాలి తల్లి షేక్ సలీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చామని, నిందితుడు షేక్ షంషీర్ పాషాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలి పారు. సమావేశంలో ఎస్సై మేడాప్రసాద్ పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఆరాటం.. తెల్లవారుజాము నుండే పోరాటం..



ఇల్లందు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: మండలంలోని రైతులు యూరియా కోసం అగచా ట్లు పడుతున్నారు. తెల్లవారుజాము నుండి యూరి యా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. గంటల కొద్దీ నిలబడలేక చెప్పులను క్యూలో పెడుతూ సమీపం లో చెట్ల కింద సేద తీరుతున్నారు. ఖరీఫ్ సీజన్లో మండలానికి సుమారు 4 వేల టన్నుల వరకు యూరి యా అవసరం ఉంటుందని అంచనా. అయితే ఇప్పటి వరకు 2000 పైగా టన్నుల యూరియా అందు బాటులోకి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. మంగళవారం మండలంలోని నిజాంపేట, పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు వందల సంఖ్యలో తరలివచ్చారు. అయినా ఒక్కో రైతుకు ఒక్క యూరియా బస్తా మాత్రమే అందుతుందడంతో నిరాశ చెందుతున్నారు. మొక్కలు వేసిన తర్వాత యూరియా చల్లడం అత్యవసరం. అయితే ప్రభుత్వం ఇస్తున్న ఒక్క యూరియా బస్తా ఎటూ సరిపోకపోవడంతో పంట నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చెందుతున్నారు. సకాలంలో యూరియా వాడకపోతే మొక్కల పెరుగుదల ఆగిపో వడంతో పాటు ఆరోగ్యకరంగా మొక్కలు ఎదిగే పరిస్థి తి ఉండదు. తద్వారా మంచి దిగుబడిని పొందే అవకా శం ఉండదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరి యాను తక్షణమే అందించాలని కోరుతున్నారు.

### కొరత పేరుతో ప్రచారం..

అనివార్య కారణాల వల్ల యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు మీడియాలో యూరియా కొరతపై విస్తృత ప్రచారం కావడంతో యూరియా కోసం పెద్ద ఎత్తున రైతులు తరలిరావడంతో అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కొన్ని సందర్భాల్లో రైతులు క్యూలైన్లో నిలబడలేక ఓపిక నశించి యూరియా కోసం వారికి వారే ఘర్షణ పడుతున్న పరిస్థితులు కూడా నెలకొన్నాయి. కాగా రైతులకు అవసరమైన యూరియాని కొద్దికాలంలోనే పూర్తిస్థాయిలో అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అధికారులు తెలుపుతున్నారు.

# మావోల ఘాతుకం

**-ఇన్‌ఫార్మర్ నెపంతో**

**ఇద్దరు గ్రామస్తులు హత్య**

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు ఘాతకానికి పాల్పడ్డారు. ఇన్‌ఫార్మర్ నెపంఠ ఇద్దరు గ్రామస్తులను హత్య చేశారు. వివరాలలోకి వెళితే .. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా సిర్పట్టి పంచాయతీలోని నందాపారాలో పదమ్ పోజ్జా, పదమ్ దేవేంద్ర అనే ఇరువురు గ్రామస్తులను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హతమార్చారు.

ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఘాట్‌ను పరిశీలించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్క రించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా, నగర మేయర్ నిరజా, సంభాద్రి ఉత్సవ కమిటీ వారితో కలసి మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉధృతి దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యామ్నమయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ ఈ ఈ కృష్ణలాల్, ఏయంసీ అనిల్,డీ ఈఈ శ్రీనివాస్ రావు, సంభాద్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహౌటి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ నకరికంటి ప్రసాద్ మృతి

*గరిడేపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :*

మండలంలోని కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నకిరేకంటి ప్రసాద్ మంగళవారం చనిపోయారు. నాలుగు నెలల క్రితం మిర్యాలగూడ సమీపంలోని కొండ్రపోలు వద్ద మోటార్ సైకిల్ పై వస్తూ డివైడర్ను ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మాజీ సర్పంచ్ ప్రసాద్కు వెన్నుపూసకు తీవ్ర గాయం అయింది. ఆపరేషన్ చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రసాద్ కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్ అయినప్పటికీ మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీలో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి పట్ల మండల బి ఆర్ ఎస్ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు. ప్రసాద్ సేవలు మరువలేనివి : మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికొత్తగూడెం మాజీ సర్పంచ్ యువ నాయకుడు నకరికంటి ప్రసాద్ మృతి బాధాకరమని హుజూర్నగర్ మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. యువ నాయకుడైన ప్రసాద్ కు ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్నదని, అటువంటి నాయకుడు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ చనిపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రాజకీయాల్లో ఆయన మృతి



తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు.

మండల బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ప్రసాద్ మృతి పట్ల మండల నాయకులు సంతాపం వెలిబుచ్చారు. ప్రసాద్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రసాదు మరణం ఈ ప్రాంత బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటని తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్, గరిడేపల్లి మాజీ జెడ్పిటిసిలు కొప్పుల సైదిరెడ్డి, పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, నాయకులు కెఎల్ఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మా శెట్టి శ్రీహరి, సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పార్థసారథి, అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెడమర్తి అంజి, మాజీ సర్పంచులు రామకృష్ణ వెంకన్న కర్నాటి నాగిరెడ్డి నల్లపాటి వీరమ్మ భాస్కర్ కీత రామారావు, మాజీ ఎంపీటీసీలు మేకల శోభన్ బాబు కడియం వెంకటరెడ్డి, నాయకులు నట్టే సైదులు, సుధాకర్, నారాయణ, అనిల్, జానయ్య తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయడమే లక్ష్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



*హుజూర్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 2 ,ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నానని రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపల సింగారం గ్రామం నుండి కందిబండ వరకు 2.31 కోట్ల రూపాయలతో బిటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తో కలిసి ఆయన శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చివరి ఎకరా వరకు నీటినందించి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చక్కెర వీరారెడ్డి ,ముడెం గోపిరెడ్డి ,గూడెపు శ్రీనివాస్,ఆదినారాయణ రెడ్డి, గురువారెడ్డి, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కలవకపోవడంతో నిరాశ చెందిన దివ్యాంగుడు



*చింతలపాలెం (ప్రభాత వార్త) 2 :*

రాష్ట నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ని కలిసి తన బాధను విన్నవించుకోవాలని అక్కడికి వచ్చిన ఓ దివ్యాంగుడికి నిరాశే మిగిలింది. వివరాలోకెలితే మండల కేంద్రానికి చెందిన తన్నీరు సిల్వరాజు అనే యువకుడుఐదు సంవత్సరాల క్రితం అనుకోకుండా జరిగిన ప్రమాద ఘటనలో కింద పడ్డాడు. దీనితో ఆ యువకుడికి నడుముకి బలమైన గాయం జరిగింది. శరీరం మొత్తం చచ్చు పడటంతో వీల్ చైర్ కి పరిమితమయ్యానని తెలిపాడు. కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే అని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం బి కాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాని, అంగ వైకల్యం తన జీవిత ఆశయ సాధనకు, కలలకు అడ్డు కాకూడదని, కుటుంబానికి తను భారం అవ్వకూడదని, తను వాడుకునే మందుల కొరకు, పిల్లలకు ప్రైవేట్ ట్యూషన్ చెప్తుంటానని తెలిపాడు. ఈ క్రమంలో మంగళవారం కేజీవిబి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరవుతున్నారు అని, ఎలాగైన వారిని కలిసి ప్రభుత్వ పరంగా పెన్షన్ వచ్చేలా చేయాలని విన్నవించుకోవడానికి వచ్చినట్లు తెలిపాడు. కానీ మంత్రి అపాయింట్మెంట్, దొరకకపోవడంతో నిరుత్సాహం చెందాడు. కనీసం మండల అధికారులు, నాయకులు ఎవరైనా తనకు సహాయం అందించేలా చేయాలని , లేని యెడల స్థానిక నాయకులు అయిన సాయం చేయాలని కోరాడు.

## కాళేశ్వరం పై రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ నిరసన

*మునగాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టుపై కావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అవినీతి ఆరోపణలు చేస్తూ సిబిఐ విచారణ పేరుతో కేసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకం ప్రకారం వ్యూహం రచిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై మరియు కెసిఆర్ పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన రెండు రోజుల నిరసన కార్యక్రమాల పిలుపులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాతీయ రహదారిపై బయటాయించి రాస్తారోకో నిర్వహించారు, ఈధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షతో 14 సంవత్సరాల సుదీర్ఘకాలం ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలకు సాగు తాగునీళ్ల అందించేందుకు కోట్లాది రూపాయలతో కాళేశ్వరం



ప్రాజెక్టు కట్టి లక్షలాది ఎకరాలకు నీళ్ల అందించిన కేసీఆర్ పై, కావాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కుట్ర చేస్తూ సిపిఐ విచారణ పేరుతో కెసిఆర్ ప్రతిష్టని అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు, అదేవిధంగామునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పై ఈగ వాలిన ఊరుకునే పరిస్థితిలో లేరని, రేవంత్ రెడ్డి పథకం ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు పై కెసిఆర్ పై పిసి ఘోష్ కమిషన్ పేరుతో తప్పుడు పద్ధతుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని నేపాన్ని నెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో ఆకుపాముల సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, తాడువాయి మాజీ సొసైటీ చైర్మన్ తొగరుసీతారాములు,మాజీ జెడ్పిటిసి కోళ్ల ఉపేందర్, మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి ప్రసాద్, చీకటి శ్రీను, వేట శివాజీ, రాజేష్, సైదా, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి

### సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపర్చండి

*కామేపల్లి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :*

వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి అని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శిరీష అన్నారు. కామేపల్లి రైతు వేదికలో మంగళవారం మండల స్థాయిలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు.వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు,కలుషితమైన నీరు ద్వారా వచ్చే వ్యాధులు,కీటక జనిత వ్యాధులు,మలేరియా, చికెన్




గున్యా,డెంగ్యూ తదితర వ్యాధుల పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు.ఈ సమావేశం లో హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు జె.శ్రీనివాసరావు,నరేందర్ నాయక్, రాధాకృష్ణ,ఎం.లక్ష్మి,పిడిఎమ్ఓస్,టీబీజిల్లా



కోఆర్డినేటర్ ప్రభాకర్,ఆశాలు పాల్గొ న్నారు.